# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 209 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 19 మార్చి 2024 | పేజీలు : 12 | వెల:




# జనంలోకి సీఎం జగన్

## 27 నుంచి బస్సు యాత్ర రంగం సిద్ధం

- భారీ ఎన్నికల ప్రచారానికి వైఎస్సార్‌సీపీ సిద్ధం
- మేమంతా సిద్ధం పేరుతో సీఎం జగన్ బస్సు యాత్ర
- దాదాపు నెలపాటు జనంలోనే ఉండనున్న సీఎం జగన్
- ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం దాకా బస్సు యాత్ర
- తొలి విడతలో బస్సు యాత్ర.. ఆ తర్వాత ఎన్నిలక ప్రచార సభలు
- ప్రజలతో మమేకమై సలహాలు, సూచనలు స్వీకరించనున్న సీఎం జగన్
- ఇప్పటికే సామాజిక సాధికార బస్సు యాత్రలతో, సిద్ధం సభలతో జనంలోకి వెళ్లిన వైఎస్సార్‌సీపీ

**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :**

గుంటూరు: అసెంబ్లీ ఎన్నికల కోసం వైఎస్సార్‌సీపీ 175 మంది అభ్యర్థుల్ని ప్రకటించేసింది. మేనిఫెస్టో రూపకల్పన కూడా తుది దశకు చేరుకుంది. ఇక మిగిలిందల్లా.. ఎన్నికల ప్రచార శంఖారావం పూరించడం. అందుకోసం 'మేమంతా సిద్ధం' పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్రను చేపట్టబోతున్నారు. అధికార పార్టీ వైఎస్సార్‌సీపీ భారీ ఎన్నికల ప్రచారానికి సిద్ధం అవుతోంది. ఈ నెల 26 లేదంటే 27వ తేదీ నుంచి ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారంలోకి దిగబోతున్నారు. మేమంతా సిద్ధం పేరుతో దాదాపు 21రోజులపాటు బస్సు యాత్ర కొనసాగనుంది. ఒక పార్లమెంటరీ స్థానం పరిధిలోని అన్ని నియోజకవర్గాలు కవర్ అయ్యేలా కొనసాగనుందని తెలుస్తోంది. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం దాకా నెలరోజులపాటు మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగనుంది. మేమంతా సిద్ధం యాత్రలో భాగంగా.. ప్రతి రోజూ ఒక జిల్లాలో బస్సు యాత్ర కొనసాగనుంది. ఉదయం ఇంటరాక్షన్, మధ్యాహ్నం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. తద్వారా ఈ యాత్రలో ప్రజలతో మమేకం అవుతూ.. ప్రజల నుంచి సలహాలు సూచనలు తీసుకోనున్నారాయన. తొలి విడతలో బస్సు యాత్ర, ఆతర్వాత ఎన్నికల ప్రచార సభలు నిర్వహించనున్నారు.

ఇప్పటికే రీజియన్ల వారీగా ఇప్పటికే సిద్ధం పేరుతో సభలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జిల్లాల వారీగా/ పార్లమెంటు నియోజకవర్గాల్లో మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రలు నిర్వహించబోతుంది వైఎస్సార్‌సీపీ. బస్సు యాత్ర సందర్భంగా పూర్తి క్షేత్రస్థాయిలోకి వైఎస్ జగన్ వెళ్లనున్నారు. బస్సు యాత్రపై, సభలపై పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తామని వైఎస్సార్‌సీపీ చెబుతోంది.

ఇక.. ఎన్నికల కార్యాచరణ రూపొందించుకోవడానికి పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్లతో ఇవాళ మధ్యాహ్నం ఆయన భేటీ కానున్నారు. జిల్లాలు.. నియోజకవర్గాల వారీగా సీఎం జగన్ ప్రచార పర్యటనలు ప్రధానాంశంగా ఈ భేటీ జరగనున్నట్లు పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఏయే తేదీల్లో ఎక్కడెక్కడ పర్యటనలు కొనసాగాలి.. రూట్ మ్యాప్ ఎలా సాగాలి.. తదితర అంశాలపై ఈ కీలక సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే.. మూడు పార్టీల కూటమి బండారాల్ని ప్రజల ముందు ఉంచేలా కార్యచరణ రూపకల్పన, జిల్లాల వారీగా పరిస్థితులపై కూడా చర్చించే అవకాశం కనిపిస్తోంది.

ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్ ఒక ట్రెండ్ సెట్టర్. గత ఎన్నికలప్పుడు.. విజయ శంఖారావం పేరుతో ఎన్నికల ప్రచారం నిర్వహించి 151 స్థానాలు దక్కించుకుని సూపర్ సక్సెస్ అయ్యారాయన. ఉత్తరాంధ్ర ఇచ్ఛాపురం నుంచి మొదలుపెట్టి.. రోడ్‌షోలు, బహిరంగ సభలతో జనాల్లోకి బలంగా

వివరాలు 2లో..



## సీఎం జగన్ అధ్యక్షతన పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ల సమావేశం




**తాడేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ పార్టీ రీజనల్ కో ఆర్డీనేటర్ల సమావేశం ప్రారంభమైంది. తాడేపల్లిలో సీఎం క్యాంప్ కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో వైఎస్ జగన్ బస్సుయాత్ర, రూట్ మ్యాప్, మేనిఫెస్టో తదితర అంశాలపై చర్చ కొనసాగుతోంది. మూడు పార్టీల కూటమిని ఎదుర్కొనే కార్యచరణపై పార్టీ నేతలకు సీఎం జగన్ దిశానిర్దేశం చేయనున్నారు. కాగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే మొత్తం అభ్యర్థుల్ని ప్రకటించిన వైఎస్సార్‌సీపీ ప్రచారంపై దృష్టి పెట్టింది. 'మేమంతా సిద్ధం' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్ బస్సు యాత్రను చేపట్టబోతున్నారు. దాదాపు నెలపాటు జనంలోనే ఉండనున్నారు. ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం దాకా బస్సు యాత్ర కొనసాగనుంది. ఉదయం ఇంటరాక్షన్.. మధ్యాహ్నం/సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. తొలి విడతలో బస్సు యాత్ర.. ఆ తర్వాత ఎన్నిలక ప్రచార సభలు ఉండనున్నాయి. ప్రజలతో మమేకమై సలహాలు, సూచనలు స్వీకరించనున్నారు.

## ఇక బర్త్ సర్టిఫికెట్ లేకపోతే అన్నీ బంద్ !



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

2023 అక్టోబరు 1 తర్వాత పుట్టిన వారికి బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరి చేసింది. ఈ నేపథ్యంలో సీఎస్ జవహర్ రెడ్డి కలెక్టర్లతో సమీక్షించి కీలక ఉత్తర్వులు జారీ చేశారు. 'పుట్టిన తేదీ, ప్రదేశాన్ని రుజువు చేసే పత్రం ఇదొక్కటే.. పాఠశాల అడ్మిషన్లు, ఉద్యోగ నియామకాలు, పాస్‌పోర్ట్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు, వివాహ నమోదు వంటి అనేక ప్రయోజనాల కోసం ఈ సర్టిఫికెట్ తప్పనిసరిగా మారింది. దీంతో పుట్టిన 7 రోజుల్లోగా బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశించారు.



# రెండు రోజుల్లో టీడీపీ ఫైనల్ జాబితా..

**పొత్తులో భాగంగా ఈసారి 144 సీట్లలో పోటీ చేస్తున్న టీడీపీ**

**చంద్రబాబును కలిసిన మైనారిటీ సమితి ప్రతినిధులు, ముస్లిం నేతలు**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ప్రతినిధులు, ముస్లిం సంఘాల నేతలు నేడు టీడీపీ అధినేత చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ముస్లింలకు మేలు చేసింది, చేసేదీ తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. అన్ని అస్త్రాలు పోయి జగన్ కుల, మత రాజకీయాలపై

వివరాలు 2లో..

# కోస్తాంధ్రకు వర్షసూచన..

## పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :)**

: మండుటెండల్లో వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. ఐఎండి సూచనల ప్రకారం జార?ండ్ నుండి ఒడిశా మీదుగా ఉత్తర కోస్తాంధ్ర వరకు ద్రోణి కొనసాగుతుందని దీని ప్రభావంతో కోస్తాంధ్రలో ఈనెల 20వ తేదీన వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. బుధవారం అల్లూరిసీతారామరాజు, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు అలాగే మిగిలినచోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడేటప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్ క్రింద ఉండరాదన్నారు. పొలాలు, మైదానాలు మరియు ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు. గడిచిన నెల రోజులుగా రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. రాయలసీమ జిల్లాల్లో అనంతపురంలో 42 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా, కర్నూలు, కడప నంధ్యాల ప్రాంతాల్లోనూ 40 డిగ్రీలు దాటుతున్నాయి. దీంతో జనం బయటకు రావాలంటేనే హడలిపోతున్నారు. ఈ నేపథ్యంలో తాజా వర్ష సూచన జనానికి చల్లటి కబురుగా మారింది.

# లోక్ సభ ఎన్నికల బరిలో షర్మిల..

## కడప నుంచి పోటీ?

**త్వరలో కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థుల జాబితా విడుదల**

**లిస్ట్ లో ఫస్ట్ పేరు పీసీసీ చీఫ్ దేనట!**

**మంగళవారం జరిగే పార్టీ మీటింగ్ తర్వాత స్పష్టత**

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

లోక్ సభ ఎన్నికల బరిలో ఏపీ నుంచి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పోటీ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. కడప ఎంపీ అభ్యర్థిగా షర్మిల నిలబడనున్నారు. ముఖ్యమంత్రి జగన్ ను ఇరకాటంలోకి నెట్టేందుకు కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలు ఈ ఆలోచన చేసినట్లు సమాచారం. ఏఐసీసీ వర్గాలు ఈమేరకు షర్మిలపై ఒత్తిడి తెచ్చాయని తెలుస్తోంది. జగన్ ను ఆయన సొంత ఇలాఖాలోనే దెబ్బ కొట్టాలని, అందుకు షర్మిలను పోటీలో నిలబెట్టడమే మార్గమని పలువురు నేతలు అభిప్రాయపడ్డారట. ఏఐసీసీ నేతల ఒత్తిడి నేపథ్యంలో కడప ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు షర్మిల అంగీకరించినట్లు పార్టీ



వర్గాలు తెలిపాయి. దీనిపై ఒకటి రెండు రోజుల్లో ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ మీటింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఈ మీటింగ్ తర్వాత ఏపీ, తెలంగాణ నుంచి లోక్ సభ బరిలో నిలిచే పార్టీ అభ్యర్థుల పేర్లపై స్పష్టత వస్తుందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 25న లోక్ సభ అభ్యర్థుల జాబితాను ఏపీసీసీ విడుదల చేయనుందని, అందులో తొలి పేరు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలదేనని చెప్పాయి. కాగా, కడప నుంచి వైసీపీ అభ్యర్థిగా వైఎస్ అవినాశ్

వివరాలు 2లో..

## జనంలోకి సీఎం జగన్

(మొదటిపేజీ తరువాయి)

దూసుకుపోయారు. ఈ క్రమంలో.. ఈసారి ఆయన ప్రచార శైలిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**ఎక్కువ రోజులు ప్రచారానికే..**

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం, పోలింగ్ కు మరో 55 రోజులు ఉండడంతో వచ్చే రోజుల్లో వీలైనంతవరకు ప్రజల మధ్యనే ఉండేందుకు సీఎం జగన్ సన్నాహాలు చేసుకుంటున్నట్టు తెలిసింది. అయితే పాలనాపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండానే ఎన్నికల ప్రచార షెడ్యూల్‌ను వైఎస్సార్‌సీపీ రూపకల్పన చేయబోతోందని తెలుస్తోంది. దాదాపు ప్రతి నియోజకవర్గంలో ఆయన పర్యటిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే.. అన్ని వర్గాలను కలవడం ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి గురించి మరింత ముందుకు తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## రెండు రోజుల్లో
## టీడీపీ ఫైనల్ జాబితా..

(మొదటిపేజీ తరువాయి)

పడ్డాడని విమర్శించారు. జగన్ ముఖంలో ఓటమి భయం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. పొత్తుపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. జనసేనతో పొత్తు సమయంలో కుల రాజకీయాలు చేసి జగన్ బోల్తాపడ్డారని వ్యాఖ్యానించారు. బీజేపీతో మా పొత్తు అనంతరం వైసీపీ మత రాజకీయానికి తెరలేపిందని మండిపడ్డారు. పొత్తు వల్ల మైనారిటీలకు నష్టం కలుగుతుందన్న ప్రచారాన్ని ప్రజలు నమ్మరని చంద్రబాబు స్పష్టం చేశారు. ముస్లిం సంఘాల నేతలు వైసీపీ మత రాజకీయాలను ఎండగట్టాలని చంద్రబాబు కోరారు

**రెండు రోజుల్లో టీడీపీ ఫైనల్ జాబితా..**

మరో రెండు నెలల్లో ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండటంతో వివిధ పార్టీలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి.అధికార వైసీపీ ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. తొలి జాబితాలో భాగంగా ఇప్పటికే టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించాయి.పొత్తులో భాగంగా టీడీపీ 144 అసెంబ్లీ స్థానాలు, 16 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇప్పటివరకు రెండు జాబితాల్లో కలిపి 128 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇక మరో రెండు రోజుల్లో మిగిలిన 16 ఎమ్మెల్యే, 14 ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలని టీడీపీ అధినేత చంద్రబాబు భావిస్తున్నారు. కాగా, జనసేన పార్టీ రెండు పార్లమెంట్, 21 అసెంబ్లీ స్థానాల్లో బరిలో దిగనుంది. బీజేపీ 6 పార్లమెంట్, పది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది.

**ప్రజాగళం పేరుతో మరిన్ని సభలు.. టీడీపీ నిర్ణయం..!**

తెలుగుదేశం అధినేత చంద్రబాబును ఆ పార్టీ సీనియర్ నేతలు ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఆదివారం 'ప్రజాగళం' సభ జరిగిన తీరుపై చంద్రబాబు సమీక్షించారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో కార్యాచరణపై చర్చించారు. 'ప్రజాగళం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సభలు నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. పల్నాడులో ప్రధాని మోడీ పాల్గొన్న సభను విఫలం చేయాలని పోలీసులు అనేక ప్రయత్నాలు చేశారని.. ఈ సందర్భంగా చంద్రబాబు దృష్టికి నేతలు తీసుకెళ్లారు. పోలీసులు ప్రయత్నాలను ప్రజలు తిప్పి కొట్టారని తెలిపారు. అధికార పార్టీ ఒత్తిడితో సభకు పోలీసులు అనేక ఆటంకాలు కలిగించారని విమర్శించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయాన్ని ఆపలేరని స్పష్టం చేశారు.

## లోక్ సభ ఎన్నికల బరిలో షర్మిల..
## కడప నుంచి పోటీ?

(మొదటిపేజీ తరువాయి)

రెడ్డికి జగన్ టికెట్ ఇచ్చారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాశ్ రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ ఆరోపణలు అవినాశ్ రెడ్డిపై వ్యతిరేకత పెంచి ఓటర్లు కాంగ్రెస్ ను ఆదరిస్తారని హైకమాండ్ భావిస్తోందని సమాచారం. మరోవైపు, వైఎస్ షర్మిల వైజాగ్ నుంచి లోక్ సభకు పోటీ చేస్తారని ఇటీవల ప్రచారం జరిగింది. తాజాగా ఆమె కడప ఎన్నికల బరిలో నిలుస్తారని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఒకటి రెండు రోజుల్లో ఈ విషయంపై కాంగ్రెస్ స్పష్టతనిచ్చే అవకాశం ఉంది.

## యాదగిరిగుట్టలో వైభవంగా
## తిరు కల్యాణ మహోత్సవం



**భువనగిరి విశ్వం వాయిస్ న్యూస్ :**

యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఎనిమిదో రోజు స్వామివారి తిరు కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ వేడుక ఘనంగా జరిగింది. గజ వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగుతూ కల్యాణ మండపానికి నరసింహ స్వామి, శ్రీ లక్ష్మి అమ్మవార్లు చేరుకున్నారు. ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి నామస్మరణతో యాదగిరిగుట్ట మార్మోగుతోంది.

# రష్యా అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన వ్లాదిమిర్ పుతిన్

**87.97 శాతం ఓట్లతో విజయం**
**పుతిన్‌పై పోటీకి దిగిన స్నేహపూర్వక పార్టీల అభ్యర్థులు**
**ఉక్రెయిన్ యుద్ధంపై, పుతిన్‌పై ఒక్క విమర్శ కూడా చేయని వైనం**

రష్యా అధ్యక్షుడిగా వ్లాదిమిర్ పుతిన్ మరోసారి ఎన్నికయ్యారు. శుక్రవారం ప్రారంభమై ఆదివారం వరకు మూడు రోజులపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఆయన 87.97 శాతం ఓట్లతో విజయం సాధించారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలింగ్ జరిగింది. ఉక్రెయిన్ యుద్ధ ప్రభావిత ప్రాంతంలో ఆన్‌లైన్ ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. 60 శాతానికి మించి పోలింగ్ శాతం నమోదయింది. పుతిన్‌పై మూడు స్నేహపూర్వక పార్టీలకు చెందిన అభ్యర్థులు పోటీకి దిగారు. ఈ ముగ్గురు వ్యక్తులు గత 24 ఏళ్ల పుతిన్ పాలనపై, ఉక్రెయిన్ యుద్ధంపై చిన్న విమర్శ కూడా చేయకపోవడం గమనార్హం. అత్యంత కఠినమైన ఆంక్షల మధ్య ఈ ఎన్నికలు జరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం, పుతిన్‌పై బహిరంగ విమర్శలు చేయకుండా ఆంక్షలు విధించారు. పుతిన్‌కు రాజకీయ శత్రువైన అలెక్సీ నవల్నీ గత నెలలో చనిపోయిన నేపథ్యంలో ఎన్నికలు జరిగాయి. ఇక పుతిన్‌ను విమర్శించిన వారిలో చాలా మంది జైలులో ఉండగా.. కొందరు విదేశాల్లో తలదాచుకుంటున్నారు.



# అమెరికాలో తెలుగు వ్యక్తికి ప్రతిష్ఠాత్మక పురస్కారం

**2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా బోయినపల్లి అనిల్**
**అనిల్ తెలంగాణ రాష్ట్రం వరంగల్‌వాసి**
**దేశ ఆర్థిక వృద్ధికి పాటుపడిన ప్రముఖ వ్యాపారవేత్తలకు ఈ అవార్డు**
**వర్జీనియాలో 2008లో 'స్కై సొల్యూషన్స్' పేరిట సంస్థ ఏర్పాటు**
**ప్రస్తుతం ఈక్యామ్స్, ఈ-ఎంఐపీపీ, ఈ-ఎఫ్ఆర్ఎం, బ్లూబటన్ వంటి సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు అనిల్ ప్రాతినిధ్యం**






తెలంగాణలోని వరంగల్‌కు చెందిన తెలుగు వ్యక్తికి అమెరికాలో ప్రతిష్ఠాత్మక పురస్కారం వరించింది. వర్జీనియాలో నివాసం ఉండే బోయినపల్లి అనిల్ ఇండియన్ అమెరికన్ విభాగంలో '2024 స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికయ్యాడు. నేషనల్ స్మాల్ బిజినెస్ వీక్ (ఎన్ఎస్బీడబ్ల్యూ) అవార్డు–2024 గ్రహీతలను యూఎస్ స్మాల్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎస్‌బీఏ) తాజాగా ప్రకటించింది. దేశ ఆర్థిక వృద్ధికి పాటుపడిన ప్రముఖ వ్యాపారవేత్తలకు ఈ స్మాల్ బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగా 'స్కై సొల్యూషన్స్' సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈఓగా ఉన్న ఆయన వర్జీనియా రాష్ట్రం నుంచి ఈ అవార్డు గెలుచుకున్నాడు. వర్జీనియాకు చెందిన హెర్న్‌డాన్ కంపెనీతో కలిసి 2008లో స్కై సొల్యూషన్స్ సంస్థను ఆయన ఏర్పాటు చేశాడు. ఇక ఈ సంస్థ వ్యాపార సంబంధమైన అంశాల్లో సాంకేతిక పరిష్కారాలను అందిస్తోంది. ఇక వరంగల్‌లోని కాకతీయ వర్సిటీ నుంచి అనిల్ కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చదివారు. అనిల్ కొంతకాలం సీఎన్ఎస్ఐ సంస్థలో ఆర్కిటెక్ట్‌గా హెల్త్‌కేర్ పరిశ్రమలో సాఫ్ట్ వేర్ డెవలప్మెంట్ విధులు నిర్వర్తించారు. అలాగే ఫెన్నీ మే, హారిస్ కార్పొరేషన్‌లో కూడా ఆయన పని చేశాడు. కాగా, ఎన్ఎస్బీడబ్ల్యూ అవార్డు–2024 అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 28, 29 తేదీల్లో వాషింగ్టన్ డీసీలోని వాల్డోర్స్ ఆస్టోరియా హోటల్లో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్‌బీఏ అడ్మినిస్ట్రేటర్, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ క్యాబినెట్‌లో సభ్యుడయిన ఇసాబెల్ కాసిల్లాస్ గుల్మాన్ పాల్గొననున్నారు. ఇక తనకు దక్కిన ఈ అరుదైన అవార్డు పట్ల బోయినపల్లి అనిల్ ఆనందం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఆయన ఈక్యామ్స్, ఈ–ఎంఐపీపీ, ఈ–ఎఫ్ఆర్ఎం, బ్లూబటన్ వంటి సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులకు అనిల్ ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిసింది.

# ఏపీలో కోడ్ ఎఫెక్ట్.. కాటన్ దొర విగ్రహానికి ముసుగు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**

: ఏపీలో ఎన్నికల నగరా మోగిన విషయం తెలిసిందే. అయితే ఎన్నికల కోడ్ కూడా అమల్లోకి వచ్చింది. దీంతో రాజకీయ నాయకుల గుర్తులను చెరిపివేస్తున్నారు. ప్రధానంగా పార్టీలు, నాయకుల ఫెక్సీలు తొలగిస్తున్నారు. అంతేకాక దివంగత నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తున్నారు. అయితే అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఎన్నికల కోడ్ అమల్లో విచిత్రం నెలకొంది. కోడ్ నేపథ్యంలో అమలాపురంలో రాజకీయ పార్టీలు, నాయకుల ఫెక్సీలు, ఫొటోలు తొలగించారు. అయితా అమలాపురం తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి కూడా ముసుగు వేశారు. దీంతో ఇదేం చిత్రమంటూ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సర్ ఆర్థర్ కాటన్ రాజకీయ నాయకుడు కాదని.. బ్రిటీష్ కాలంలో ధవళేశ్వరం ఆనకట్ట కట్టిన ఇంజినీర్ అని అంటున్నారు. ఎన్నోలక్షల ఎకరాలకు గోదావరి జిల్లాలు అందేలా చేసిన చిరస్మరణీయుడని చెబుతున్నారు. అలాంటి కాటన్ దొర విగ్రహానికి కూడా ముసుగు వేస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కాటన్ దొర విగ్రహానికి ముసుగు తీయాలని కోరుతున్నారు. అయితే మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు మినహా మిగిలిన అన్ని విగ్రహాలకు ముగుసులు వేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఉన్నాయని అంటున్నారు. అందువల్లే సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి ముసుగు వేశామని చెబుతున్నారు.?

# నకిలీ ఔషధ రాకెట్ కేసులో ఈడీ ముమ్మర దాడులు

దిల్లీ: దేశ రాజధాని దిల్లీ(%ణవశ్రీష్ట్రఱ%)లో బయటపడిన నకిలీ ఔషధ రాకెట్ (%ఖీఎవ ణతీబస్త్ర ఝఎవ్%) గుట్టును ఛేదించే క్రమంలో ఈడీ దాదాపు 10 ప్రదేశాల్లో దాడులు చేసింది. ముఠా ప్రధాన సూత్రధారులు విపిల్ జైన్, నీరజ్ చౌహాన్, సూరజ్ షాత్, అభినవ్, తుషార్ చౌహాన్‌లతో సహా వారి సహచరుల ఇళ్లల్లోను ఈడీ దాడులు చేసింది. రెండు ప్రదేశాల్లో సుమారు రూ.65 లక్షల నగదును స్వాధీనం చేసుకుంది. సూరజ్ షాత్ ఇంట్లో జరిపిన సోదాల్లో రూ.23 లక్షలు గుర్తించారు. నిందితుడి ఇంటి నుంచి చర, స్థిరాస్తులకు సంబంధించిన వివరాలతోపాటు నేరారోపణ పత్రాలను ఏజెన్సీ స్వాధీనం చేసుకొంది. నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

దిల్లీ పోలీసులు నకిలీ క్యాన్సర్ మందులు తయారుచేసి, సరఫరా చేస్తున్న ఏడుగురిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఇద్దరు దిల్లీలోని ఓ ప్రముఖ ఆసుపత్రి ఉద్యోగులుగా గుర్తించారు. గత రెండేళ్లుగా వీరు ఈ ఔషధ రాకెట్‌ను నడుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠా రూ.100 విలువ చేసే యాంటీ–ఫంగల్ మెడిసిన్‌ను ఖాళీ వయల్స్‌లో నింపి.. దాన్ని క్యాన్సర్ ఔషధంగా మార్కెట్లో ఒక్కో వయల్‌ను రూ.లక్షల్లో విక్రయించారని, ఇప్పటివరకు 7 వేలకు పైగా ఇంజెక్షన్లను అమ్మారని పోలీసులు తెలిపారు. ఈ ముఠాలో ప్రధాన సూత్రధారులు విపిల్ జైన్, నీరజ్ చౌహాన్‌తో పాటు మరో ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఈ నకిలీ ఔషధాలను రోగులకు చేరవేయడంలో నిందితులకు



సహకరిస్తున్న మరో నలుగురిని అరెస్టు చేశారు. వీరిని న్యూ మోతీనగర్ నివాసి రోహిత్ సింగ్ బిష్త్ (36), హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన జితేంద్ర (33), మాజిద్ ఖాన్ (34), సాజిద్ (33)గా గుర్తించారు. రోహిత్ సింగ్ దిల్లీలోని ప్రముఖ ఆసుపత్రిలో కీమోథెరపీ యూనిట్‌లో డేకేర్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తున్నాడని, జనరల్ నర్సింగ్‌లో డిప్లొమా చేసిన అతనికి కీత్రుడా(%ఖవవ్‌తీబఝ%), ఒప్డిటా(%ఉజూఎమ్ఝ%) వంటి క్యాన్సర్ రోగులు వాడే ఇంజెక్షన్‌లపై అవగాహన ఉండడంతో వాటిని ఒక్కోటి రూ.35,000 నుంచి రూ.65,000లకు విక్రయించేవాడని అధికారి పేర్కొన్నారు. నిందితుల నుంచి ఖాళీ సిరంజీలు, రెండు ఒప్డిటా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో భాగంగా నిందితులకు చెందిన 14 బ్యాంకు ఖాతాలను సీజ్ చేసిన పోలీసులు అందులో ఉన్న మరో రూ.92.81 లక్షల నగదును స్వాధీనం చేసుకొన్నట్లు ఓ పోలీసు అధికారి తెలియజేశారు.

## గాయని మంగ్లీకి త్రుటిలో తప్పిన ప్రమాదం



ప్రముఖ గాయని మంగ్లీకి త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న కారును డీసీఎం వెనక నుంచి ఢీకొట్టగా ఆమెతో పాటు కారులోని ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. హైదరాబాద్ – బెంగళూరు జాతీయ రహదారిపై తొండుపల్లి వంతెన వద్ద ఈ ప్రమాదం జరిగిందని శంషాబాద్ పోలీసులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతి వనంలో ప్రపంచ ఆధ్యాత్మిక మహోత్సవానికి మంగ్లీ శనివారం హాజరయ్యారు. ఆ తరువాత అర్ధరాత్రి తిరిగొస్తుండగా డీసీఎం వారి కారును ఢీకొట్టింది. ఈ క్రమంలో మంగ్లీతో పాటు కారులోని మేఘరాజ్, మనోహర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. కారు వెనక భాగం కూడా దెబ్బతింది. డీసీఎం డ్రైవర్ మద్యం మత్తులో ఉన్న కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది.

## ఉత్తర కొరియా నుంచి రష్యాకు.. ఏడు వేల కంటెయినర్ల ఆయుధాలు!



సియోల్: ఉక్రెయిన్‌పై దాడులకుగానూ రష్యా (%=బంంఝ%)కు ఉత్తర కొరియా (%చీశతీ్ష్ర ఖశీతీమ%) ఆయుధ సాయం చేస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే గతేడాది నుంచి దాదాపు ఏడు వేల కంటెయినర్ల ఆయుధ సామగ్రి, ఇతర సైనిక పరికరాలను మాస్కోకు చేరవేసినట్లు దక్షిణ కొరియా (%ూశీబ్‌్ష్ర ఖశీతీమ%) ఆరోపించింది. కిమ్ ప్రభుత్వం మరోసారి పలు స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్లు వార్తలు వచ్చిన వేళ.. దక్షిణ కొరియా రక్షణశాఖ మంత్రి షిన్ వాన్–సిక్ ఈమేరకు మాట్లాడారు. "ఆయుధాల తరలింపునకు ప్యాంగ్‌యాంగ్ మొదట్లో నౌకలను, ప్రస్తుతం రైలుమార్గాలను వినియోగిస్తోంది. లక్షలాది శతఘ్ని గుండ్లు, ఇతర సామగ్రి సరఫరాకు ప్రతిఫలంగా రష్యా నుంచి 9 వేల కంటెయినర్ల సాయం పొందింది. చమురు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులపై ఐరాస ఆంక్షలు కొనసాగుతోన్న నేపథ్యంలో.. బహుశా ఇంధనాన్నే దిగుమతి చేసుకుని ఉండొచ్చు. ఇంధన కొరతతో కొన్నేళ్లుగా ఆ దేశం తన శీతాకాల సైనిక శిక్షణ కార్యకలాపాలను తగ్గించింది. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో మాత్రం విస్తృతం చేసింది. ఏప్రిల్ 10న దక్షిణ కొరియా పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో.. తన క్షిపణి పరీక్షలను మరింత ముమ్మరం చేసే అవకాశం ఉంది" అని షిన్ చెప్పారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్.. కిమ్ అణు కార్యకలాపాలు, కవ్వింపులపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా.. అమెరికాపై కాలుదువ్వే పుతిన్, కిమ్ జోంగ్ ఉన్‌లు గతేడాది సెప్టెంబర్‌లో భేటీ అయ్యారు. ప్యాంగ్‌యాంగ్ అణ్వాయుధ సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన సాంకేతికతను రష్యా అందించడం, బదులుగా మాస్కోకు కావాల్సిన మందుగుండు సామగ్రిని అందించేందుకు కిమ్ అంగీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, వీటిని ఇరు దేశాలు ఖండించాయి.

## రాష్ట్రంలో మరో సంచలనం.. గవర్నర్ పదవికి తమిళిసై రాజీనామా



పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో సంచలన పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పంపించారు. తెలంగాణ గవర్నర్ పదవితో పాటు పుదుచ్చేరి లెఫ్ట్‌నెంటర్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమిళనాడులోని చెన్నై సౌత్, తిరునల్వేలి, కన్యాకుమారీల్లో ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఆమె లోక్‌సభకు పోటీ చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే ఆమె బీజేపీ పెద్దలతో చర్చలు జరిపి నిర్ణయం తీసుకున్నారు. కన్యాకుమారి.. తమిళిసై సొంత జిల్లా.. అంతేకాకుండా కన్యాకుమారి, తిరునల్వేలిలో అధికంగా నాడార్ ఓటు బ్యాంక్ ఉండటంతో ఈ స్థానాల్లో ఒకచోట తమిళిసై పోటీచేయనున్నారు. అయితే, 2019, సెప్టెంబర్‌లో తెలంగాణ గవర్నర్‌గా నియమితులైన ఆమె.. అంతకుముందు బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షురాలిగా కొనసాగారు. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులోని తుత్తుకుడి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తమిళిసై డీఎంకే అభ్యర్థి కనిమొజీ చేతిలో ఓటమి పాలయ్యారు.

# ఎడిటర్ వాయిస్

## రాయలసీమ భగీరథుడు!

మిగులు జలాల ఆధారంగా గల తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి, వెలుగొండ ప్రాజెక్టులను ముందుకు నడిపింది మహాశయుడు ఎన్.టి. రామారావు అయితే, వాటి రూపకర్త ప్రముఖ ఇంజనీర్ స్వర్గీయ డాక్టర్ కుడితిపూడి శ్రీరామ కృష్ణయ్య.

1983లో ఎన్టీఆర్ అధికారం చేపట్టేసరికి కృష్ణ నదిలో నికర జలాలు పూర్తిగా పంపకం జరిగిపోయాయి. ఈ నేపథ్యంలో మిగిలిందల్లా మిగులు జలాలు మాత్రమే. పైగా బచావత్ ట్రిబ్యునల్ మిగులు జలాలను రెండు వేల సంవత్సరం వరకు ఉపయోగించుకొనేందుకు ఇచ్చిన 'స్వేచ్ఛ' అనే వెసులుబాటును ఉపయోగించుకొని శ్రీరామ కృష్ణయ్య మిగులు జలాల ఆధారంగా నిత్య క్షామ పీడిత ప్రాంతమైన రాయలసీమకు ఈ ప్రాజెక్టులను ప్రతిపాదించారు.

రాయలసీమ చరిత్ర పుటలు తిరగేస్తే ఆసక్తికరమైన అనేక అంశాలు కనపడతాయి. ఈ రోజు రాయలసీమకు జీవనాడులుగా మిగిలిన మిగులు జలాల ఆధారంగా గల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ఎన్టీఆర్ రాయలసీమకు చెందిన నేత కాదని చెప్పపనిలేదు. అలాగే ఈ ప్రాజెక్టుల రూపశిల్పి శ్రీరామ కృష్ణయ్య కూడా రాయలసీమవాసి కాదు. ఉమ్మడి గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా బేతపూడి గ్రామంలో 1926లో జన్మించారు. అంతే కాదు, దత్త మండలాలుగా అవమానకరమైన పారిభాషిక పదంతో పిలవబడుతుండిన ఈ ప్రాంతానికి రాయలసీమ అని నామకరణం చేసింది కూడా రాయలసీమవాసి కాదు. కోస్తా జిల్లాలకు చెందిన విద్యావేత్త చిలుకూరి నారాయణరావు 1928లో నంద్యాలలో జరిగిన ఒక సభలో రాయలసీమ ప్రాంతంగా నామకరణం చేశారు. 1953లో కర్నూలు రాజధాని కావడంలో ప్రకాశం పంతులు గైకొన్న నిర్ణయం కీలకమైనది. శ్రీశైలం జలాశయం జల విద్యుదుత్పత్తి ప్రాజెక్టు కాకుండా దాని స్థానంలో సిద్దేశ్వరం వద్ద బహుళార్థ సాధక ప్రాజెక్టు నిర్మాణం కోసం కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య పెద్ద పోరాటమే చేశారు. ఇంత కథనం ఎందుకంటే స్వతహాగా రాయలసీమ వాసులు కాని వారే కొన్ని కీలకమైన సమయాల్లో రాయలసీమ చరిత్ర పుటల్లో చెరిగిపోని పాత్ర పోషించారు.

ఆ కోవకు చెందినవారే శ్రీరామ కృష్ణయ్య కూడా. శ్రీరామ కృష్ణయ్య దూరదృష్టికి, ఇంజనీరింగ్ నైపుణ్యతకు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి పథకాల రూపకల్పన నిదర్శనం. హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి ఆ పేరు ఎందుకు పెట్టారో చాలామందికి ఈనాటికీ తెలియదు. తుంగభద్ర పాలారు నదుల అనుసంధానమే హంద్రీనీవా. అయితే ఈ రెండు నదులు అంతర్ రాష్ట్ర నదులైనందున ఇతర రాష్ట్రాలు అభ్యంతరాలు పెడతాయనే భావనతో తుంగభద్ర ఉపనది హంద్రీ పాలారు ఉపనది (చిత్తూరు జిల్లా) నీవా నదుల పేర్లను శ్రీరామ కృష్ణయ్య నిర్ధారణ చేశారు. కాగా తెలుగుగంగ పథకంలోని భారీ రిజర్వాయర్లు వెలుగోడు (16.95 టియంసిలు), బ్రహ్మం సాగర్ (17 టియంసిలు), తుదిగా 60 టియంసిల నిల్వ సామర్థ్యంతో నిర్మింపబడిన కండలేరు శ్రీరామ కృష్ణయ్య రెక్కల కష్టమే. ఆసియాలోనే అతి పెద్ద ఎర్త్ డ్యాంగా 12 కిమీ పొడువుతో కండలేరు నిర్మాణం జరిగింది.

శ్రీరామ కృష్ణయ్య గురించి చెబుతున్నపుడు గాలేరు నగరి పథకం గురించి చెప్పక తప్పదు. శ్రీశైలం ప్రధాన కుడి కాలువకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ఉన్నా గాలేరు నగరి పథకానికి శ్రీశైలం జలాశయం నుంచి రెండవ ముఖద్వారాన్ని డాక్టర్ శ్రీరామ కృష్ణయ్య ప్రతిపాదించారు. శ్రీశైలం జలాశయం నుంచి ప్రత్యేక ముఖ ద్వారం నుంచి వచ్చే నీళ్లు పెన్నా నదిపై వున్న మైలవరం జలాశయంలో ఒక వేపు కలసి మరో వేపు నుంచి బయటికి వెళ్తునట్లు తొలి రోజుల్లో రూపకల్పన జరిగింది. కాని భూసేకరణ ఇతర అనేక కారణాలతో ఈ ప్రతిపాదన పక్కన పెట్టి గాలేరు నగరి పథకాన్ని శ్రీశైలం కుడి ప్రధాన కాలువతో అనుసంధానం చేశారు. ఒకవేళ డాక్టర్ శ్రీరామ కృష్ణయ్య ప్రతిపాదించినట్లు ఆ రోజుల్లో శ్రీశైలం జలాశయం నుండి మరొక ముఖ ద్వారం ఏర్పడి ఉంటే నేడు అవశేష ఆంధ్రప్రదేశ్ ఇంతలా వగచవలసి వుండేది కాదు. శ్రీశైలం జలాశయం నుండి మూడు ముఖ ద్వారాలు ఏర్పడేటివి.

అంతవరకే కాదు. మైలవరం జలాశయం నుండి మొదలయ్యే ప్రధాన కాలువ శేషాచల పర్వత శ్రేణులు దాటి నెల్లూరు జిల్లాలో ప్రవేశించి తదుపరి చిత్తూరు జిల్లాలో శేషాచల పర్వత శ్రేణులు వెంబడి పయనించగా రెండు జిల్లాల్లో పది రిజర్వాయర్లు నిర్మించి అనుసంధానింపబడునట్లు ఏర్పాటు చేశారు. కేవలం కృష్ణ నదీ జలాలే కాకుండా శేషాచల పర్వత శ్రేణుల్లో పడే భారీ వర్షాలతో వచ్చే వరద నీరు ఎక్కడికక్కడ ఒడిసి పట్టుకుని ఆయా రిజర్వాయర్లలో నిల్వచేసే విధంగా ప్రతిపాదించారు. ఫలితంగా సుదూర ప్రాంతాల్లో కూడా భూగర్భ జలాలు పెంపుదల లక్ష్యంగా శ్రీరామ కృష్ణయ్య భావించారు. అయితే తదుపరి 1989 ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో హోంమంత్రిగా పని చేసిన డాక్టర్ మైసూరారెడ్డి ప్రేరణతో మరొక ఇంజనీర్ శ్రీరామా రెడ్డి మొత్తం పథకాన్ని మార్చేశారు. అంతిమంగా జగన్మోహన్ రెడ్డి హయాంలో గాలేరు నగరి రెండవ దశ పథకం పూర్తిగా అటకెక్కింది. మరో విశేషమేమంటే గ్రావెటీ ద్వారా నీరు తరలించే గాలేరు నగరి పథకంలోని రిజర్వాయర్లను శ్రీరామ కృష్ణయ్య ఆఫ్ లైన్ పద్ధతిలో వేటికవిగా ప్రతిపాదించి నీటి ఎద్దడి రోజుల్లో ఆయా రిజర్వాయర్లకు దామాషా పద్ధతిలో నీటి కేటాయింపులు చేసే విధానం సిద్ధం చేయగా తదుపరి శ్రీరామా రెడ్డి మొత్తంగా మార్పుచేసి ఆన్‌లైన్ పద్ధతి ప్రవేశపెట్టారు. ఫలితంగా చివర భూములకు నీరు అందే పరిస్థితి లేకుండా చేశారు.

ఇంతటి బృహత్తర కార్యక్రమాలు నిర్వహించే సమయంలో కూడా ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగానే శ్రీరామ కృష్ణయ్య కొనసాగారు గాని చీఫ్ ఇంజనీర్ అని గాని ఇంజనీరింగ్ చీఫ్ అని గాని తోకలు తగిలించుకోలేదు. నాణేనికి ఇదొక వేపు అయితే మరో వేపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీరామ కృష్ణయ్య ప్రతిభ గుర్తించి పలు బాధ్యతలను అప్పగించాయి. 1984 నుండి 1990 వరకు తెలుగు గంగ ఓయస్డీగా పని చేశారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ గౌరవ సలహాదారుగా వున్నారు. 1990-92 మధ్య కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మదింపు కమిటీ సభ్యులుగా పని చేశారు. 1995-97 మధ్య గోదావరి కృష్ణ పెన్నా నదుల డ్రైనేజీ బోర్డు చైర్మన్‌గానూ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ సభ్యులుగా కూడా పని చేశారు. అంతిమంగా 2002 మార్చి 20న కీర్తిశేషులైనా ఆయన మిగిల్చిపోయిన కృషి ఫలితం తరతరాలుగా క్షామ పీడిత ప్రాంతమైన రాయలసీమకు అందుతూనే ఉంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# హెల్త్ వాయిస్

### మీ శరీరంలోని ఈ భాగాలలో తరచుగా

## నొప్పిని అనుభవిస్తున్నారా?

### అయితే ఈ అవయం డేంజర్లో పడిందని అర్థం.జాగ్రత్త



మన శరీరంలోని థైరాయిడ్ గ్రంథి చాలా ముఖ్యమైనది. థైరాయిడ్ గ్రంథి సీతాకోకచిలుక ఆకారంలో మెద ముందు భాగంలో ఉంటుంది. శరీరంలో స్రవించే హార్మోన్ల ఉత్పత్తికి ఈ గ్రంథి బాధ్యత వహిస్తుంది.

ఈ థైరాయిడ్ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల స్థాయిలలో అసమతుల్యత ఏర్పడినప్పుడల్లా, ఇది రెండు రకాల సమస్యలను కలిగిస్తుంది. అవి హైపోథైరాయిడ్ మరియు హైపర్ థైరాయిడ్.

థైరాయిడ్ గ్రంథిలో ఏవైనా సమస్యలు ఉంటే, అది శరీరంలోని వివిధ భాగాలలో నొప్పిని కలిగిస్తుంది. ఈ నొప్పులకు వెంటనే చికిత్స అందించడం చాలా ముఖ్యం. థైరాయిడ్ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల పరిమాణం పెరిగితే శరీరంలోని ఏయే భాగాలలో నొప్పి వస్తుందో ఇప్పుడు చూద్దాం.

**మెడజి**

థైరాయిడ్ సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు, అది అందించే మొదటి హెచ్చరిక తరచుగా మెడ నొప్పి. ఇక థైరాయిడ్ గ్రంథి మెడ ముందు భాగంలో ఉండడం వల్ల ముందుగా థైరాయిడ్ గ్రంథిలో సమస్య వస్తే ఆ లక్షణాలు మెడలో కనిపిస్తాయి. మెడ ప్రాంతంలో నొప్పిని అనుభవించడమే కాకుండా, మెడ చుట్టూ వాపు కూడా ఉంటుంది. ఇది ఇలా ఉంటే థైరాయిడ్ గ్రంథిలో సమస్య ఉందని అర్థం.

**దవడ మరియు చెవి నొప్పి**

మీరు దవడ మరియు చెవి ప్రాంతాల్లో నొప్పిని అనుభవిస్తే, థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలలో అసమతుల్యత ఉండవచ్చు. మరియు ఈ నొప్పి మొదట మెడలో మొదలై నెమ్మదిగా వ్యాపిస్తుంది. ఎవరైనా ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే, అప్పుడు తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి మీరు మెడ మరియు దవడ ప్రాంతాల్లో నొప్పిని అనుభవిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**కీళ్ల నొప్పి**

కీళ్ల నొప్పులు థైరాయిడ్ సమస్యల వల్ల కూడా కావచ్చు. అది కూడా సబాక్యూట్ థైరాయిడిటిస్ విషయంలో, రోగులు కీళ్ల నొప్పులతో బాధపడవచ్చు. మరియు ఈ కీళ్ల నొప్పులు నెమ్మదిగా మోకాళ్లకు వ్యాపించి తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తాయి. కాబట్టి ఎవరైనా నిరంతరం కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**పాదాలు**

మెడలోని థైరాయిడ్ గ్రంధికి పాదాల నొప్పికి సంబంధం ఏమిటని చాలామంది ఆశ్చర్యపోవచ్చు. కానీ థైరాయిడ్ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల పరిమాణం పెరిగినప్పుడు, అది పాదాలలో తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. ఇది పాదాలలో అసౌకర్యానికి మరియు పాదాలలో చికాకుకు కూడా దారితీస్తుంది. ఈ నొప్పి ముఖ్యంగా ఎక్కువ దూరం నడిచేటప్పుడు లేదా నిలబడి ఉన్నప్పుడు అనుభూతి చెందుతుంది.

**కండరాల నొప్పి**

థైరాయిడ్ రోగులలో మరొక సాధారణ నొప్పి కండరాల నొప్పి. చాలా మంది ఈ కండరాల నొప్పిని సాధారణంగా తీసుకుంటారు. కానీ కండరాల నొప్పి నిజానికి థైరాయిడ్ సమస్యల లక్షణాలలో ఒకటి. కాబట్టి మీరు ఈ రకమైన నొప్పిని అనుభవించినప్పటికీ, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

### ఈ 10 రకాల సూపర్ ఫుడ్స్‌ను తిన్నారంటే చాలు..

## కొలెస్ట్రాల్ మొత్తం తగ్గిపోతుంది..!



ఈ ఆహారాలను తీసుకుంటే చాలు మనం చెడు కొలెస్ట్రాల్ సమస్య నుండి చాలా సులభంగా బయటపడవచ్చని మీకు తెలుసా%ా%? అవును మీరు విన్నది నిజమే..!

నేటి తరుణంలో మనలో చాలా మంది చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఈ సమస్యకు ప్రధాన కారణం. చెడు కొలెస్ట్రాల్ కారణంగా మనం అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా గుండె జబ్బుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కొన్నిసార్లు చెడు కొలెస్ట్రాల్ మరణానికి కూడా కారణం అవ్వవచ్చు. కనుక ఈ సమస్య నుండి బయటపడడం చాలా అవసరం. చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు రోజూ ఆహారంలో భాగంగా ఇప్పుడు చెప్పే వాటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రోజూ ఆహారంలో భాగంగా ఓట్స్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఓట్స్ లో బీటా గ్లూకాన్ పుష్కలంగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. అలాగే బచ్చలికూర, తోటకూర వంటి ఆకుకూరలను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఆకుకూరలను రోజూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఇక బెర్రీ జాతికి చెందిన పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది.

చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో, రక్తనాళాల పనితీరును మెరుగుపరచడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి ఎంతగానో సహాయపడతాయి. చెడు కలెస్ట్రాల్ ను తగ్గించడంలో వెల్లుల్లి మనకు ఎంతగానో సహాయపడుతుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో దోహదపడుతుంది. వంటల్లో ఆలివ్ నూనెను వాడడం వల్ల కూడా మనం చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించుకోవచ్చు. ఈ నూనెలో మోనో అన్ శాచురేటెడ్ కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆలివ్ నూనె మనకు ఎంతో సహాయపడుతుంది. అదే విధంగా మన రోజు వారి ఆహారంలో భాగంగా అవకాడోను తీసుకోవడం వల్ల కూడా మనం కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఇక ఆహారంలో భాగంగా చేపలను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. చేపలల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. అలాగే చెడు కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడే వారు సోయా ఉత్పత్తులను వాడడం మంచిది. వీటిలో ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉండడంతో పాటు గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే రోజు వారి ఆహారంలో భాగంగా బీన్స్, చిక్కుళ్లు, రాజ్మా వంటి వాటిని తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ విధంగా ఈ ఆహారాలను మన రోజు వారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ సమస్య నుండి చాలా సులభంగా బయటపడవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# బిజినెస్ వాయిస్

## అదానీ లంచాలపై అమెరికా సంస్థ విచారణ..!

## పడిపోయిన షేర్ల విలువ




న్యూఢిల్లీ : భారత్‌లో ఇంధన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో అనుకూలంగా వ్యవహరించేలా అదానీ గ్రూప్ లేదా గౌతం అదానీ సహా కొందరు వ్యక్తులు లంచం ఇవ్వజూపారనే ఆరోపణలపై అమెరికా దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టిందని సమాచారం. ఈ విషయమై న్యూయార్క్‌లోని యుఎస్ అటార్నీ జనరల్ ఆఫీస్, జస్టిస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఫ్రాడ్ యూనిట్ విచారణ జరపుతున్నట్లు బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. దీంతో సోమవారం భారత స్టాక్ మార్కెట్లలో అదాని కంపెనీల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఎనర్జీ కంపెనీ అజ్యూర్ పవర్ గ్లోబల్ పైనా దర్యాప్తు జరుగుతుందని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. అదానీ సంస్థ లేదా గౌతం అదానీతో సహా కంపెనీకి చెందిన వ్యక్తులు ఇంధన ప్రాజెక్ట్‌పై అనుకూలమైన నిర్ణయాల కోసం భారత్‌లోని అధికారులకు డబ్బు చెల్లించడంలో పాలుపంచుకున్నారా..? అనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని సమాచారం. అమెరికాలో అదానీ గ్రూప్ లిస్టింగ్ కానప్పటికీ అక్కడి కంపెనీలు అదానీ గ్రూపులో పెట్టుబడులను కలిగి ఉన్నందున అక్కడి సంస్థలు దర్యాప్తు జరపడానికి వీలుంది. కాగా.. తమ ఛైర్మన్‌పై ఎలాంటి విచారణ జరుగుతున్నట్లు తమకు సమాచారం లేదని అదాని గ్రూప్ తెలిపింది. ఈ రిపోర్ట్‌తో అదానీ గ్రూపులోని 10 స్టాక్స్ ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో అదాని ఎంటర్‌ప్రైజెస్ 4 శాతం నష్టపోయింది. తుదకు 0.71 శాతం నష్టంతో రూ.3,110 వద్ద ముగిసింది. అదాని ఓర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదాని విల్మర్, అదాని పవర్, అదాని టోటల్ గ్యాస్, అదాని ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ సూచీలు 2-3 శాతం మధ్య ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. అదాని గ్రూపు తీవ్ర ఆర్థిక అవకతవకలకు పాల్పడుతోందని.. కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకుంటుందని.. విదేశాల్లో అనేక డొల్ల కంపెనీలను కలిగి ఉందని 2023 జనవరిలో అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.

## టిసిఎస్‌లో 2.34 కోట్ల షేర్ల విక్రయం..!

### రూ.9,300 కోట్ల సమీకరణలో టాటా సన్స్




ముంబయి : టాటా గ్రూపులోని అత్యంత కీలకమైన ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లోని 2.34 కోట్ల షేర్లను బ్లాక్ డీల్‌లో విక్రయించే యోచనలో ఉంది. ఒక్కోషేర్‌ను రూ.4,001 ధరతో అమ్మకానికి పెట్టడం ద్వారా రూ.9,362 కోట్ల (1.13 బిలియన్ డాలర్లు) నిధులను సమీకరించాలని టాటా సన్స్ భావిస్తోందని సమాచారం. ఇది టిసిఎస్‌లో 0.65 శాతం వాటాకు సమానం. ఈ షేర్ల విక్రయానికి సిటీ గ్రూప్, జెపి మోర్గాన్ బ్యాంకులను టాటా సన్స్ నియమించినట్లు సమాచారం. టిసిఎస్‌లో టాటా సన్స్ సంస్థకు 72.38 శాతం వాటాలు ఉన్నాయి. 0.65 శాతం వాటాల విక్రయం ద్వారా వచ్చిన నిధులను రుణాల చెల్లింపునకు ఉపయోగించాలని టాటా సన్స్ భావిస్తోందని ఆ వర్గాల సమాచారం. దీనిపై టాటా సన్స్, ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు స్పందించడానికి నిరాకరించాయి.

## మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ కొత్త స్మార్ట్‌ఫోన్లు..



ప్రముఖ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ గెలాక్సీ ఎ55 5%+%, గెలాక్సీ ఎ35 5%+%లను విడుదల చేసింది. గెలాక్సీ ఎ35 ధర రూ.27,999 కాగా, గెలాక్సీ ఎ55 ధర రూ.36,999 గా నిర్ణయించారు. ఈ ఫోన్‌లను ఈ నెలలో భారత్ మార్కెట్ లో లాంచ్ చేయగా, %ఖుఎంబఅస్త్ర.ఎశీఎ ఽ% ఇతర ఆఫ్?ల?ఐన్ స్టోర్‌లలో సేల్‌కి అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ రోజు నించి (మార్చి 18) ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో కూడా అందుబాటులోకి వచ్చాయి. ఈ కొత్త %ూ% సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు.. గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ ప్రొటెక్షన్, %ూ×%-కెమెరా ఫీచర్లను కలిగి ఉన్నాయి. అనేక ఇతర కొత్త ఫీచర్లతో పాటు ట్యాంపర్-రెసిస్టెంట్ సెక్యూరిటీ సొల్యూషన్, %ఖుఎంబఅస్త్ర% నాక్స్ వాల్ట్‌తో సహా పలు ప్రతిష్ఠాత్మక ఫీచర్లు ఉన్నాయి.

### గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫైడ్ గా గుర్తింపు

### పొందిన వెల్స్పన్ లివింగ్ లిమిటెడ్

హైదరాబాద్ : భారతదేశంలో గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫైడ్ (మార్చి 2024 నుండి మార్చి 2025 వరకు) గా వెల్స్పన్ లివింగ్ లిమిటెడ్ గుర్తింపు పొందింది వెల్స్పన్ లివింగ్ లిమిటెడ్. అసాధారణమైన ట్రస్ట్ ఇండెక్స్ గ్రాండ్ మీన్ స్కోర్ 96శాతంను పొందింది. ఉద్యోగుల భావోద్వేగ సెంటిమెంట్‌ను క్యాప్చర్ చేసే ఓవర్‌రైడింగ్ సెంటిమెంట్ స్కోర్‌ను (ప్రతిదీ పరిగణనలోకి తీసుకుంటే, డబ్ల్యూఎల్ఎల్ పని చేయడానికి గొప్ప ప్రదేశం అని నేను చెబుతాను.) 97శాతం పొందింది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ అనేది వర్క్‌ప్లేస్ కల్చర్‌పై గ్లోబల్ అథారిటీ. 1992 నుండి, వారు ప్రపంచవ్యాప్తంగా 100 మిలియన్ల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను సర్వే చేశారు. గ్రేట్ వర్క్ ప్లేస్ : ట్రస్ట్ గా నిర్వచించడానికి ఆ లోతైన పరిజ్ఞానంను ఉపయోగించారు. ఈ సందర్భంగా డబ్ల్యూఎల్ఎల్ సీఈఓ అండ్ ఎండి దిపాలి గోయెంకా మాట్లాడుతూ%ొా%. ఈ గుర్తింపు తమకు లభించినందుకు తాను చాలా గర్వపడుతున్నానన్నారు. డబ్ల్యూఎల్ఎల్ అంతటా మా బృందాల కృషి, నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. డబ్ల్యూఎల్ఎల్ వద్ద సంస్కృతి అనేది అన్ని సమయాల్లో మన ప్రవర్తనను నడిపించే వెన్నెముక అన్నారు. ఈ అంశమే తమ టీమ్‌ల జీవితాలను తాకినందుకు, వారి నడుమ ప్రతిధ్వనించినందుకు తాను చాలా సంతోషంగా ఉన్నానన్నారు. మనం ముందుకు వెళ్లేందుకు మార్గదర్శకంగా మన సంస్కృతి కొనసాగుతుందని, దీన్ని సాధ్యం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

# రోడ్డు మధ్యలో దొడ్డి దారిన మరమ్మతులు...!

- ప్రభుత్వం అనుమతులు లేకుండానే సరే సరి
- ప్రజోపయోగం ముసుగులో కార్పోరేట్లకు దారి
- వజ్రకూటం అక్రమ గ్రావెల్ దందాలో మరో అంకం
- అంతా సర్పంచ్ సకురు గుర్రాజు చేతి చలువే



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా అన్న సామెత చందంగా సర్పంచ్ తలచుకుంటే నిధులున్నా, లేకున్నా, ప్రభుత్వ అనుమతి ఉన్నా, లేకున్నా కొన్ని ప్రజాభివృద్ధి పనులు అర్ధంతరంగా జరిగిపోతాయి. వాటికి స్థానిక పంచాయతీ నుంచి ఎటువంటి తీర్మానాలూ ఉండవు. అయిన ఖర్చుకు, ఆ పనులు ఎవరు చేసారో లెక్కా పత్రం ఉండదు. అంతే కాదు వాటికి ప్రభుత్వం నుంచి ఏ రూపేణా నిధులను అడిగే ప్రసక్తి అసలు ఉండదు. దీనికి అధికార పార్టీ సర్పంచ్ తన తలకాయ అడ్డుపెట్టాడు గనుక రాచకార్యం అంతా గప్ చుప్ గా జరిగిపోతుందంతే. ప్రజా ప్రయోజనం ముసుగులో కార్పొరేట్ సంస్థలకు రాచబాటలు పరచుకుంటాయి. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటం పంచాయతీ పరిధిలో ఇదే జరిగింది. ఇక్కడ అంతటా ఇదే చర్చనీయాంశం అయింది. తుని - రాజమహేంద్రవరం జాతీయ రహదారిలో కత్తిపూడి సమీపంలో గొల్లప్రోలు మండలం చెందుర్తి పంచాయతీ పరిధిలోని కొత్త వజ్రకూటం - దొడ్ల డెయిరీ మధ్య నుంచి పాత వజ్రకూటం వరకూ నాలుగు కిలో మీటర్ల పొడవునా పంచాయతీ రాజ్ శాఖకు చెందిన లింక్ రోడ్డు ఉంది. ఈ రోడ్డులో జాతీయ రహదారి మొదలుకొని కిలో మీటరున్నర దూరం తర్వాత ఈ వజ్రకూటం లింకు రోడ్డును ఆనుకుని 125 సర్వే నంబరు వ్యవసాయ పొలాల్లో నిర్మించిన సంధ్యా ఆక్వా ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, బ్లూ బే ఆక్వా ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్పోరేట్ సంస్థల భవనాలు, చేపల డ్రైయింగ్ గొడౌన్ లకు వచ్చి వెళ్ళే పెద్ద పెద్ద రవాణా వాహనాలకు ఈ లింకు రోడ్డు కాస్తా ఇరుకుగా ఉంది. అంతే సదరు కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలు యువ సర్పంచ్ రాజా వారిని సంప్రదించాయి. పరస్పరం ఓ సదవగాహన కుదిరింది. అంతే ... ఈ కార్పోరేట్ సంస్థలకు దక్షిణ ముఖ ద్వారం మొదలుకొని ఉత్తర ముఖద్వారం వరకూ సుమారు అర కిలో మీటరు దూరం పొడవునా లింకు రోడ్డుపై అక్రమ గ్రావెల్ ను పరచి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు విస్తరణ, మరమ్మతుల పనులను శరవేగంగా పూర్తి చేసారు. 10 అడుగుల వెడల్పు కూడా పూర్తిగా లేని రోడ్డుపై భారీ వాహనాలు ఎదురెదురుగా వచ్చి పోయేందుకు అనుకూలంగా రోడ్డును రమారమి 14 అడుగుల వెడల్పు వరకూ విస్తరించేసారు. ఎత్తు, పల్లాలు, గోతులను పూడ్చుతూ రోడ్డును సమతలంగా చాలా చక్కగా తీర్చి దిద్దారు. అంతే కాకుండా ఉత్తర ముఖద్వారం వద్ద ఓ పొడవాటి కల్వర్టును కూడా చాలా దృఢంగా నిర్మించు కున్నారు. ఈ విధంగా కార్పోరేట్ సంస్థలు, సర్పంచ్ ల ఉమ్మడి భాగస్వామ్యంలో స్వకార్యం, స్వామి కార్యం (క్విడ్ ప్రో - మ్యూచువల్లీ బెనిఫిట్ స్కీం) చల్లగా పరిపూర్ణం చేసుకున్నారు. ఇంత చెప్పాక కూడా ... అందుకు అవసరమైన ఖర్చు అంతటినీ సదరు కార్పోరేట్ సంస్థలే స్వయంగా భరించాయని ఇక వేరే చెప్పాలా ...?



ఒక వేళ తొలి రోజున చెప్పినట్టు ఈ పునర్నిర్మాణం, విస్తరణ పనులు నిజంగా కార్పొరేట్ సంస్థల స్వకార్యం కోసం గాక ప్రజా ప్రయోజన కోసమే చేపట్టినట్లైతే రోడ్డు నాలుగు కిలో మీటర్ల దూరం పొడవునా నిర్మించాలి కదా. ఎందుకు నిర్మించలేదు. ? కేవలం కార్పోరేట్ కంపెనీ స్థల విస్తీర్ణం అర కిలో మీటరు పొడవు వరకూ మాత్రమే నిర్మించి పనులను అంతటితో ఎందుకు సరిపుచ్చారు. ?? ఇది కార్పోరేట్ సంస్థల స్వార్ధ ప్రయోజనం కోసం కాక, ప్రజా ప్రయోజనం ఎలా అవుతుందనేవి వజ్రకూటం గ్రామ ప్రజలకు జవాబు దొరకని మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా మిగిలిపోయాయి. ఐతే ఇదంతా అక్రమమా...? సక్రమమా....? అని నిర్ధారించుకునే క్రమంలో... ఈ రోడ్డు పునర్నిర్మాణం / మరమ్మతు/ అభివృద్ధి పనులను కోరుతూ ప్రజల నుంచి విజ్ఞప్తులు రాలేదని, వజ్రకూటం పంచాయతీ పాలకవర్గం ఏ విధమైన ప్ర తీర్మానం చేయలేదని, ప్రభుత్వం నుంచి నిధుల మంజూరుకు ఏ ప్రతిపాదనలూ చేయలేదని, నిధులు కూడా మంజూరు, విడుదల కాలేదని వజ్రకూటం పంచాయతీ పూర్వపు, ప్రస్తుత కార్యదర్శులు వలీబాబా, చెన్నంశెట్టి శ్రీరామ చంద్రమూర్తి, పంచాయతీ రాజ్ శాఖ ఏఈ. మురళి, శంఖవరం మండలాధీశుడు పర్వత రాజబాబు సోమవారం సాయంకాలం "విశ్వం వాయిస్" కు వివరణ ఇచ్చారు.

వాహనంలో తరలిస్తున్న గోవులను అడ్డుకున్న వారిపై దాడికి యత్నం... ఏలేశ్వరం.. మార్చి 18 . విశ్వం వాయిస్ న్యూస్... ఆదివారం రాత్రి సుమారు 11.30 ని?ల నుండి 12గంటల మధ్యకాలములో తుని నుండి గుంటూరుకు బొలేరో వ్యాన్ నెం. %ఝా39ఖ=% 7308 గల వ్యాన్లో సుమారు 10 వరకు ఆవులు మరియు దూడలను వధించడానికి వాహనాలలో తరలించుచున్న విషయాన్ని ఆర్.యస్.యస్. బి.జె.పీ నాయకులు తెలుసుకుని నిలుపు చేయడానికి ప్రయత్నం చేయడం జరిగింది. బిజెపి నాయకులు మళ్ళ మురళి అనే నేను మిత్రులకు చేరవేయగా సదరు విషయమై నేను, నా స్నేహితులు గోరక్ష, హైందవ సైన్యము, హిందూ నేషన్ ఫౌండేషన్ కు సంబంధించిన మరికొంత మంది వారిని వెంబడించి సదరు వాహనమును అడ్డకొని వారిని వారించగా వారు సదరు వెహికిల్ను ఆపుచేయకుండా నన్ను ఎదిరించి, నాపై, వాగ్వాదమునకు దిగి నన్ను కొట్టి సదరు నడుచుచున్న వ్యాన్ నుండి నన్ను క్రిందికి తోసివేసినారు. ఈవిషయమై ఏలేశ్వరం యస్.ఐ. గారికి కంప్లైంట్ చేయగా వారు నాకు ఎస్కార్ట్ను ఇచ్చి జరిగిన విషయమును నోట్ చేసుకొని వారు వెళ్ళిపోయినారు. పైగా వారు సంఘటన జరిగిన ఏరియా మాది. కాదని ఇది కిర్లంపూడి స్టేషన్ పరిధిలోనికి వస్తుందని వారికి కంప్లైంట్ చేయమని చెప్పి వారు వెళ్ళిపోయినారు. ఆపై నేను కిర్లంపూడి స్టేషన్కు ఫోన్చేయగా ఎవ్వరునూ స్పందించియుండలేదు. ఇది ఇలా జరుగుతుండగా వారి అనుచరులు కొంతమంది మహేంద్రా %ఝా 39=+% 7678 గలవాహనంలో కొంత మంది వారి అనుచరులు వచ్చి నన్ను వెంబడించి, నన్ను చంపుటకు ప్రయత్నించినారు. సదరు వాహనానికి సంబంధించిన ఒక వ్యక్తి మీరు మా వాహనాన్ని ఆపడానికి వీలులేదు. మేము చాలా పలుకుబడి ఉన్న వ్యక్తులం. మీరు మమ్ములను ఏమీచేయలేరు. మీకు కావాలంటే ఎంతకావాలో చెప్పండి మీకు సొమ్ములు ఇస్తాం మా వెహికిల్ను ఆపవద్దు. లేదంటే మిమ్ములను చంపివేసి అయినా మేము ముందుకు వెళ్తాము అని మమ్ములను బెదిరించి, వారు నన్ను సదరు వ్యాన్నుండి గెంటివేసి నన్ను తప్పించుకొని వెళ్ళిపోయినారు. కావున గోరక్షణ సమితి వ్యక్తులను చంపుటకు ప్రయత్నించి, సదరు గోవులను చంపుటకు తీసుకొనిపోవుచున్న వ్యక్తులను పట్టుకొని, వారిని శిక్షించవలసిందిగా శ్రీ అధికారి వారిని కోరిచున్నమని లెటర్ పూర్వకంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కూరాకుల రాజా జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి%శీ% వెంకటరమణ మండల ప్రధాన కార్యదర్శి బంధం అనిల్ కుమార్ యువమోర్చా అధ్యక్షుడు మల్ల మురళీకృష్ణ టౌన్ ప్రధాన కార్యదర్శి గొల్లపూడి గణేష్ టౌన్ అధ్యక్షులు విజయకుమార్ (థామస్) తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ మాధవీలత



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సజావుగా ప్రారంభం అయ్యాయని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక కంబాల పేట, సి జె ఆర్ ఎమ్ మున్సిపల్ స్కూల్ నందు 10 వ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలోని 137 పరీక్షా కేంద్రాలలో మొత్తం 25,399 మంది విద్యార్థులు పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్ పరీక్ష నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలియ చేశారు. ఈరోజు పరీక్షకి 23998 మంది 90 శాతం మంది హాజరు కాగా, 1401 మంది గైరజరు అయినట్లు తెలిపారు.ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి, అక్కడ అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, త్రాగునీరు వసతి అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాల కల్పన చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా విద్యా అధికారి కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. స్క్వాడ్ బృందాలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూన్నట్లు తెలిపారు, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కి అవకాశం లేకుండా ఆయా స్కూల్స్ ఆధ్వర్యములో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట డి ఈ వో - కే. వాసుదేవ రావు, ఇతర అధికారులు ఉన్నారు.

# అనుమతి లేకుండా సింగంపల్లి పాఠశాలలో పనస కోత

## అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**

రాజవొమ్మంగి మండలం సింగంపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద శనివారం నాడు పనసకాయలు పాఠశాల యాజమాన్యం అనుమతులు లేకుండా కోత కోశారు పగటిపూటి బాలికల పాఠశాల వద్ద పనసకాయల వ్యాపారస్తులు అనుమతులు లేకుండా ప్రహరీ గోడ దూకి వెళ్లి కొయ్యడం ఎంతవరకు సమంజసం అని విశాఖ టుడే రిపోర్టర్ సంబంధిత హెచ్ఎం తో మాట్లాడగా పనసకాయలు ఎక్కువగా కాయడం వల్ల ఊరికనే ఉంటున్నాయని పనసకాయ వ్యాపారస్తులను కోసుకోమని అనుమతులు






ఇచ్చారు కానీ పనసకాయ వ్యాపారస్తులు దొంగ సాటిగా ప్రహరీ గోడ దాటి వెళ్లి కొయ్యడం నుంచి పనసకాయలు అనుమతులు లేకుండానే కొయ్యటం జరిగిందని ఆమె వివరించారు ఈరోజు పనసకాయలు కోశారు పాఠశాలలో పిల్లలు ఉన్న సమయంలో ప్రహరీ గోడ దూకి ఎవరినైనా తీసుకువెళ్లడం గాని ఏమైనా దొంగలించడం కానీ జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అని కొందరు గిరిజన ప్రజలు వాపోతున్నారు.

# మండలంలో ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**రాయవరం,విశ్వంవాయిస్న్యూస్ :**

మండలంలో పదవ తరగతి పరీక్షలు మార్చి 18 సోమవారం ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు వై సూర్యనారాయణ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ , ప్రైవేటు స్కూల్స్ నుండి 732 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, రాయవరం హైస్కూల్ నందు రెండు సెంటర్లో 411మంది, పసలపూడి 172మంది, చెల్లూరు లో 149మంది, మొత్తం నాలుగు సెంటర్లలో 732మంది విద్యార్థులు పది పరీక్షలు రాయవలసి ఉండగా





ఇందులో పరీక్షలకు హాజరైన వారు 711మంది, వివిధ కారణములచే పది పరీక్షలకు హాజరు కాలేని వారు 21మంది ఉన్నారు. మొత్తం సెంటర్లలో 96.91 శాతం పరీక్షలకు హాజరయ్యి మొదటి రోజు ప్రతి పరీక్షలు ప్రశాంతంగా ముక్సాయని ఎం ఈ ఓ తెలియజేసారు. పరీక్షలలో విద్యార్థిని,విద్యార్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీస్ చేయకుండా తగు చర్యలు తీసుకున్నామని, పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు మంచినీటి సౌకర్యం అలాగే ఆరోగ్య ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేయడం పై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో మీడియా బాధ్యత కీలకం

## జిల్లా రెవిన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు





**అమలాపురం విశ్వం వాయిస్ కలెక్టరేట్ న్యూస్**

పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలు - నిర్వహణ లో మీడియా బాధ్యత కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు మీడియా దృవీకరణ మరియు పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులకు సార్వత్రిక ఎన్నిక లు-2024 నిర్వహణ తీరు మరియు పాత్రికేయుల పాత్ర అంశంపై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికే యులతో అవగాహన కార్యక్రమాన్ని జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వ ర్యంలో ఎంసీఎంసీ కమిటీ కన్వీనర్ డిఐపిఆర్ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర అత్యంత కీలకమైనదని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే దిశగా ప్రసార మాధ్యమాల ద్వారా ఓ టర్లను చైతన్య పరచాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కు సంబంధించిన సమాచారాన్ని మీడియా కేంద్రం ద్వారా అందించ డం జరుగుతుందన్నారు ఎన్ని కల వార్తల సేకరణ నిమిత్తం మీడియా ప్రతినిధులకు పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియల కు సంబంధించి ఎన్నికల కమిషన్ చే పాసులు జారీ చేయడం జరుగు తుందన్నారు. ఎన్నికల వార్తలు వాస్తవికతను ప్రతిబింబిం చేలా మాత్రమే రాయాలని, పెయిడ్ న్యూస్ అసత్య వార్తలు ప్రచురిస్తే ఎన్నికల సంఘం తీసుకుని చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుంద న్నారు ఎన్నికలకు సంబంధించి మీడియా ద్వారా ప్రసారం చేసే ప్రకటనలకు ముందుగా ఎం సి ఎం సి అనుమతులతో ధ్రువపత్రాలు తప్పని సరిగా పొందాలన్నారు. బాధ్యతా రహితంగా సామాజిక మాధ్యమాలలో అసత్య వార్తలను పోస్ట్ చేస్తే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సిబ్బంది,అధికారులతో సమానంగా మీడియా బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించాలని కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి పాత్రికే యులు వాస్తవమైన సమాచారంతో కూడిన రిపోర్టింగ్ చేయాలని, ఎన్నికల నియమావళి ప్రకారం మతం, కులం, జాతి, వర్గం లేదా భాష ఆధారంగా ప్రజల మధ్య విద్వేషాన్ని పెంచే వార్తలను. రిపోర్టింగ్ చేయకూ డదన్నారు.ఎప్పటి కప్పుడు ఎన్నికల కమిషన్ జారీ చేసే సూచనలను రిపోర్జింగ్ చేయడం ద్వారా ప్రజలకు, పోటీలో ఉండే అభ్యర్థులకు అవగాహన పెరుగు తుందన్నారు.ముఖ్యంగా చెల్లింపు వార్తలు రాసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ అభ్యర్థి కోసం రాసారో ఆ అభ్యర్థి వ్యయం లో చెల్లింపు వార్త విలువ జమ అవు తుందని గుర్తుంచు కోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఉల్లంఘనలపై వార్తలు రాసి అభ్యర్థులకు, ప్రజలకు అవగాహన కలిగి%శీ%చడానికి మీడియా కృషి చేయాలని స్పష్టం చేశారు. పోలింగ్ శాతాన్ని పెంపొందించే దిశగా మీడియా కీలక భూమిక వహిం చాలన్నారు. ఎంసి ఎంసి కన్వీనర్ డిఐపిఆర్ఓ కె లక్ష్మీనారాయణ పెయిడ్ న్యూస్ మీడియా సర్టిఫికేష న్ మరియు మానిటరింగ్ అంశాలపై పాత్రికేయులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సవివరంగా అవగాహన కల్పించారు. ఎన్నికలకు సంబంధించిన వార్తలను ప్రచురించే ముందుగా వార్తలలో వాస్తవికతకు సంబంధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తప్పనిసరిగా ఎంసీఎంసీ ధ్రువీకరణ ధ్రువపత్రాలు పొందాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలు పారదర్శంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మీడియా ధ్రువీకరణ పర్యవేక్షణ కమిటీని నియమించిం దన్నారు. ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఏ విధంగా ప్రకటనలు జారీ చేయాలన్న అంశాలపై అవగాహన పెంపొందించారు. ఎన్నికల మార్గ దర్శకాలు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై తీసుకునే చర్యలను ఆయన మీడియాకు వివరించారు. మీడియా సెంటర్ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నియమ నిబంధనల ననుసరించి ఎన్నికల నిర్వ హణను జిల్లా యంత్రాంగం చేపడుతు %శీ%దని ఇందుకు మీడియా సహకరించా లని పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ నియంత్రించాల్సిన బాధ్యత మీడియా పై ఉందన్నారు.. బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు పువాదులు వంటివని, నైతికపరమైన ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కునేలా ఓటర్లను చైతన్యపరి చేందుకు జిల్లా యంత్రాంగం తీసు కుంటున్న చర్యలకు మద్దతుగా నిలిచి, ఇటువంటి చర్యలకు ప్రచారం ఇవ్వాలన్నారు. పెయిడ్ న్యూస్ కారణంగా ఓటర్లును తప్పుదారి పట్టించడం ద్వారా నైతికమైన ఓటింగ్ కు విఘాతం కలుగుతుందని, అలా కాకుండా మీడియా అడ్డుకోవా లన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎక్కడైనా ఉల్లంఘన జరిగినట్లు మీడి యా దృష్టికి వస్తే వెంటనే స%శీ%బంధిత రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారు ల దృష్టికి తీసుకురావాలన్నారు..ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యతపై స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు ప్రసార మాధ్యమాల ద్వారా తీసుకోవాలన్నారు. కుల, మత, భాషా ప్రాతిపదికగా ఓటర్లను ప్రేరేపించడం, ఓట్లను వేయమని అడగ డం పూర్తిగా నిషిద్ధమని, అటువంటి వాటిని మీడియా ప్రోత్సహించవద్దని సూచించారు. జిల్లా గ్రామ వార్డు సచి వాలయ నోడల్ అధికారి కే భీమేశ్వ రరావు పాత్రికేయులు అనుసరించాల్సిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని గూర్చి వివరించారు.. డి ఆర్ డి ఏ పిడి వి శివశంకర్ ప్రసాద్ సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు పరిష్కారం మీడియా పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి పార్లమెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎం ఝాన్సీ రాణి సోషల్ మీడియా ఎక్స్పెర్ట్ ఎల్ డి ఎం కే శ్యాంబాబు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నా రు.

# నిరూపిస్తే..రాజకీయాలు వదిలేస్తా..

- ఈ టీడీపి నేతలా..నాపై విమర్శలు చేసేది..
- గంజాయి, బ్లేడ్, రౌడీ బ్యాచ్ లను పెంచి పోషించేది మీరు కాదా..
- హైదరాబాదు గంజాయి కేసులో పట్టుబడింది మీ వాడే కదా
- కమీషన్ల కోసం..శానిటరీ సిబ్బంది దగ్గర కూడా కాసులకు కక్కుర్తిపడేది నువ్వూ, నీ తండ్రీను..
- పైపెచ్చు నాపై ఆరోపణలు..
- ఒక్క శాతం కమీషన్ తీసుకున్నానని నిరూపించు..రాజకీయాలు వదిలేస్తా
- టీడీపీ నేతలు ఆదిరెడ్డి అప్పారావు, వాసులపై ఎంపీ భరత్ తీవ్రస్థాయిలో ఆగ్రహం..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



'గంజాయి, బ్లేడ్, రౌడీ షీటర్స్ కు అండగా ఉండేది మీరు..వారిని పెంచి పోషించేది మీరు..ఈ టీడీపి నాయకులా.. నన్ను విమర్శించేది'..అంటూ రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ తీవ్రస్థాయిలో టీడీపీ నేతలు ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాదు కూకట్‌పల్లి పరిధిలో ఒక గంజాయి కేసులో అడ్డంగా దొరికిపోయింది మీ వాడే వాసూ..ఇదిగో ఈ ఫొటో చూడు అంటూ సోషల్ మీడియాలో హల్ చల్ అవుతున్న ఫొటోలను మీడియాకు చూపారు. ఆ ఫొటోలో ఆదిరెడ్డి వాసుతో నగరంలోని 46వ వార్డుకు చెందిన ఒక వ్యక్తి ఉన్నాడు. అతని పేరు జాకీగా ఈ సమావేశానికి హాజరైన మీడియా ప్రతినిధులు ఎంపీ భరత్ కు తెలిపారు. మరొక ఫొటోలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి తో వాసు, సదరు వ్యక్తి ఉన్నారు. ఈ ఫొటోలను ఎంపీ భరత్ మీడియాకు చూపిస్తూ హైదరాబాద్ పోలీసులు గంజాయి కేసులో రాజమండ్రి అబ్బాయిని, అతని బ్యాచ్ ను ఏ విధంగా పట్టుకున్నదీ వివరంగా తెలిపారు. ఇటువంటి సంఘ విద్రోహక శక్తులతో చేతులు కలిపి అక్రమార్జనకు పాల్పడేది ఆదిరెడ్డి కుటుంబమని ఆరోపించారు. చేసేదొకటి..చెప్పేది మాత్రం శ్రీరంగ నీతులని ఎంపీ భరత్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్న తీరుగా పైపెచ్చు నేను గంజాయి బ్యాచ్ ను పోషిస్తున్నట్టు ఈ గంజాయి డాన్ బ్యాచ్ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.

**నిరూపిస్తే..రాజకీయాలు వదిలేస్తా..**

అభివృద్ధి పనుల్లో 25 శాతం కమీషన్ తీసుకున్నట్టు అదే పనిగా ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారని, ఒక్క శాతం తీసుకున్నట్టు నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఎంపీ భరత్ సవాల్ విసిరారు. అంతే కాదు..రాజమండ్రి నుంచే వెళ్ళిపోతా అన్నారు. ఆ కమీషన్ల కక్కుర్తి మీకుంది..ఆఖరికి శానిటరీ మేస్త్రీలు, సిబ్బంది వద్ద కూడా డబ్బులు గుంజుకునే అలవాటు మీదని ఆరోపించారు. చిట్టీలు, వడ్డీ వ్యాపారాలు, తాకట్టు పెట్టిన స్థలాలు లాక్కోవడం ఇలాంటివన్నీ మీ తండ్రీ కొడుకులకే ఉన్నాయన్నారు. మీరా నన్ను విమర్శించేది..మీ కుటుంబ నేపథ్యం, మా కుటుంబ నేపథ్యం తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందన్నారు.

**ఆ ఎమ్మెల్సీ మా అధినేత భిక్ష..**

టీడీపీ నేత ఆదిరెడ్డి అప్పారావుకు ఎమ్మెల్సీ భిక్ష మా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి వేసిందేనని ఎంపీ భరత్ అన్నారు. టీడీపీ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరికి వ్యతిరేకంగా ఎన్నికలలో పనిచేశారని టీడీపీకి నివేదికలు అందడంతో అప్పారావును ఆ పార్టీ సస్పెండ్ చేస్తే..తమ వైసీపీ నేతల కాళ్ళావేళ్ళాపడి జగన్ ను ఒప్పించి వైసీపీలో చేరి, తొలి ఎమ్మెల్సీ పదవి ఇవ్వగానే మళ్ళా టీడీపీలోకి చేరిపోయాడన్నారు. ఆ ఎమ్మెల్సీ పదవే లేకుంటే రాజకీయంగా ఆదిరెడ్డి అప్పారావు చాప్టర్ క్లోజ్ అయ్యేదన్నారు. మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడితే బాగుంటుందని ఎంపీ భరత్ ఆదిరెడ్డి అప్పారావు, వాసులను ఉద్దేశించి హితచు పలికారు.

# ఎన్.డి.ఎ.తో పొత్తు కోసం పాకులాడటం సిగ్గు చేటు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**



డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్. జంగా గౌతమ్. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో మోడీ కూటమిని ఒడిస్తేనే రాష్ట్రానికీ ఆత్మగౌరవం, అభివృద్ధి వుంటుందని.. మోడీ కూటమిలో రహస్య మిత్రుడు జగన్ మోహన్ రెడ్డి అయితే .బహిరంగ మిత్రులు చంద్ర బాబు,పవన్ కళ్యాణ్ లని.. ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. సొమవారం అమలాపురం పట్టణంలోనీ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరి సమావేశంలో జంగా గౌతమ్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారతీయ జనతా పార్టీ , ప్రధాని నరేంద్ర మోడీ తీరని ద్రోహం చేశారని ప్రత్యేక హెూదా అమలు చేయలేదని , పోలవరం పూర్తి చేయలేదని, రాజధాని నిర్మానానికి సహాయం చేయలేదని... పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలను ఏమీ అమలు చేయలేదని... అయినప్పటికీ మోడీతో కూటమి కోసం జగన్, చంద్ర బాబు , పవన్ కళ్యాన్ లు పొత్తులకు పాకులాడటం సిగ్గు చేటని గౌతమ్ విమర్శించారు. జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో ఆదరణ పెరిగిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కీలక భూమిక పోషిస్తుంది అని అన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాసరావు, ముషిని రామకృష్ణారావు, ప్రధాన కార్యదర్శిలు అయితే బత్తుల సుభాషిని, మచవరపు శ్రీమన్నారాయణ. పిసిసి అధికార ప్రతినిధి గెడ్డం సురేష్ బాబు, ఎ. ఐ. సి. సి. సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి. బీసీ విభాగం జిల్లా ఛైర్మెన్ కుడిపూడి శ్రీనివాసరావు, జిల్లా, మండల నాయకులు పోలిశెట్టి హరిబాబు,సాదనాల చిన్న సత్యనారాయణ, రాయుడు వెంకటరమణ, మహ్మద్ షకీల,దోనిపాటి విజయ లక్ష్మి, రాయడు గంగాబవాణి,నిమ్మకాయల ప్రసాద్,దేవరపల్లి రాజేంద్ర బాబు,రెడ్డి బాబు,జోగి అర్జున రావు, మొల్లేటి వెంకటేశ్వరావు, రొక్కాల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాల పెత్తందారులు చేసిన కుట్ర

- కొవ్వూరు ఎమ్మెల్యే సీటు కేటాయింపులో చంద్రబాబు పునరాలోచన చేయాలి
- కేఎస్ జవహార్ కు కొవ్వూరు ఎమ్మెల్యేగా సీటు కేటాయించాలి
- మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ డిమాండ్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మాజీ మంత్రి కే.ఎస్. జవహార్ కు కొవ్వూరు ఎమ్మెల్యే సిటీ కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి తెలుగుదేశం పార్టీని పరిచయం చేసింది మాజీ మంత్రి కే.ఎస్. జవహార్ అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగిన కేఎస్ జవహార్ కు కొవ్వూరు సీటు కేటాయించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని అగ్రవర్ణాల పెత్తందారులు చేసిన కుట్ర ఫలితంగానే కొవ్వూరు సీటు కేటాయింపులు కేఎస్ జవహార్ కు అన్యాయం జరిగిందని అన్నారు. కే.ఎస్. జవహార్ మొదటి నుంచి రాజమండ్రి పార్లమెంట్ లోని ఏడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ వెన్నంటి ఉండి లాఠీ దెబ్బలు సైతం లెక్కచేయకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లో ఉండే పెత్తందారులు కుట్ర చేసే జవహార్ కు ఎమ్మెల్యే సీటు కేటాయించకుండా అడ్డుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కొవ్వూరు సీటు కేటాయింపులో పునరాలోచన చేసి మాదిగల ఆకాంక్ష మేరకు కొవ్వూరు ఎమ్మెల్యే సీటు కే.ఎస్ జవహార్ కు కేటాయించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి జిల్లా యువసేన అధ్యక్షుడు కొడమంచిలి సూర్య, కోనసీమ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సెలగల వెంకటేష్, కాంద్రకోట సాయికుమార్,గంపల విజయ శేఖర్,పట్నాల మురళీకృష్ణ, బబ్లు ,చంటి,మందపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్ సీపీకి నరేష్ యాదవ్ గుడ్ బై

- పార్టీ కోసం ఎంతగా కష్టపడినప్పటికీ సరైన గుర్తింపు లేదు
- బాధతోనే బయటకు వెళ్తున్నట్లు వెల్లడి

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**



వైస్సార్ సీపీకి వైస్సార్సీపీ నగర యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ గుడ్ బై చెప్పారు. పార్టీ కోసం ఎంతగా కష్టపడినప్పటికీ సరైన గుర్తింపు , ప్రాధాన్యత లేకపోవడంతో బాధతోనే పార్టీ నుంచి బయటకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక జె ఎన్ రోడ్డు హిందుస్థాన్ దాబా లో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కోసం పార్టీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తూ ఎన్నో కేసులు ఎదుర్కొన్నామని, ఆర్ధికంగా ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడ్డామని వివరించారు. పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆనందపడ్డామని అయితే గడిచిన ఐదేళ్లుగా సిటీ కో ఆర్డినేటర్లుగా ఎవరు వచ్చినా కష్టపడి పనిచేశామని, అయినప్పటికీ నగరంలో ఏకపక్ష రాజకీయాలతో తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదు సరికదా, యువజన విభాగం అధ్యక్ష పదవి నుంచి తొలగించారని ఆయన ఆవేదన చెందారు. మొదటి నుంచి జక్కంపూడి కుటుంబంతో ఉండడం వలన, ఆ కుటుంబం కోసం పనిచేయడం వలన సిటీ కొచ్చేసరికి వర్గ రాజకీయాల కారణంగా తనకు గుర్తింపు లేకుండా పోయిందని ఆయన వాపోయారు. ఎంపీ భరత్ ఇంచార్జి అయ్యాక తమను దూరంగా పెట్టడమే కాకుండా రౌడీ షీటర్ కి పార్టీలో పదవి ఇవ్వడం బాధ కల్గించిందని అన్నారు. పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. పార్టీని దృష్టిలో పెట్టుకుని పార్టీకి ఇబ్బంది కలగకూడదని ఇన్నాళ్లూ భరించినప్పటికీ ఇక ఇమడలేక బాధతోనే పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందని నరేష్ యాదవ్ చెప్పారు. ఏదైనా పార్టీలో చేరతారా అన్న ప్రశ్నకు స్పందిస్తూ, ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.

# ఒంటెద్దు వెంకన్నాయుడుకు ఘన సత్కారం



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

ఇటీవల బెంగళూరులో జరిగిన సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం లో డిస్పినరి కమిటీ చైర్మన్ గా ఎంపికైన సందర్భంగా హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ ఆయనను అభినందించింది. సౌత్ ఇండియా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి రమేష్ నుండి ఉత్తోరులు ను కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాయుడు 14వ తేదీన అందుకున్నారు. హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ నందు కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నగబేరి కృష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకన్న నాయుడు పాల్గొన్నారు. బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రతినిధులు సమక్షంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ అసోసియేషన్లలో ఈ బాధ్యతని సక్రమంగా నిర్వహించి క్రీడాకారులకని తగిన విధంగా ప్రోత్సహిస్తానని, అదేవిధంగా యువతను క్రీడలు పట్ల ఆకర్షితులు అవడానికి తగిన విధంగా సహకరించాలన్నారు. ఈ అభినందన ఉత్సవ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి చంద్రశేఖర్, యాళ్ల బాబి, అరిగెల నాగబాబు కుంపట్ల గోపి,రాంబాబు , పొనకల దుర్గాప్రసాద్, ముత్తా బత్తుల వెంకటరమణ, కట్టా బుజ్జి, గుబ్బల గణేష్ బాబు, వాసంశెట్టి నరేష్, నార్ని శీను, పిల్లి సాయిబాబు జిమ్ క్రీడాకారులు ,అభిమానులు పాల్గొన్నారని కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు.

# జిల్లా పద్మశాలీ సంఘంలో పలువురికి చోటు

- త్వరలో జిల్లాలో పర్యటించి ప్రణాళిక వేస్తాం
- ఇమంది కన్నారావు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

స్థానిక తుమ్మల వ భావన రుషి గుడి ప్రాంగణంలో జిల్లా పద్మశాలి మీటింగ్ జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు నీలం సత్యనారాయణ పాల్గొన్నారు. జిల్లాలో కొంతమందిని వివిధ పదవుల్లో తీసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ఇమంది కన్నారావు ఆధ్వర్యంలో బొజ్జ సన్యాసిరావు, స్వోర్ణ పూడి వెంకటరమణ, స్వర్ణపూడి సత్యనారాయణ, బొమ్మ రాములు, మాదాబత్తుల సూరిబాబు, తిప్పాని సూరిబాబు, కోట్టం శెట్టి కుమార్ లను అలాగే తూర్పుగోదావరి జిల్లా యువజన అధ్యక్షులు తీడా ఆది దుర్గాప్రసాద్, ఆధ్వర్యంలో. మీసాల రామ్మోహన్రావు, నీలి కిషోర్, చిందం నటరాజ్, పంపన వీరబాబు, నిచ్చిన గుంట గోపికృష్ణ, నరాలిసురేష్ లను అదేవిధంగా తూర్పుగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గుదేపార్వతి, సభ్యులుగా తిప్పాని గౌరీ లక్ష్మి, మొండి రామ తులసి, బొజ్జ వెంకటలక్ష్మి, సప్పపైడిపద్మ, ఇమంది కరుణ, మొండి రమాదేవి, జక్క వీర వెంకట రమణ, లను జిల్లా కమిటీ లోకి తీసుకున్నారు. జిల్లాలో పద్మశాలీలందరినీ త్వరలో కలుసుకొని వారి సాధక బాధకాలను పరిశీలన చేయడానికి ఒక ప్రణాళిక వేసుకొని మరికొందరని జిల్లా కమిటీలో వేస్తామని తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు ఇమందికన్నారావు తెలిపారు.

# ఏ.పికి మరలా సి.ఎం జగన్, మంత్రి వేణు, ఎం.ఎల్.ఏగా జక్కంపూడి అవ్వాలి

- వెంకటేశ్వరస్వామీ వారి దివ్య ఆశీస్సులు కలగాలని
- ముద్దాల అను అలిపిరి నుంచి తిరుపతికి పాదయాత్ర

**రాజమహేంద్రవరం రూరల్,విశ్వం వాయిస్ న్యూస్:**



2024 జగనన్న వన్స్ మోర్ అనే నినాదంతో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ అలిపిరి నుంచి తిరుపతికి పాదయాత్ర ముద్దాల అను కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలని శాసనసభ్యులు జక్కంపూడి రాజా అత్యధిక మెజార్టీతో మళ్లీ గెలవాలని రాజానగరం పేదలకు మరింత సంక్షేమ ఫలాలు అందించే విధంగా ఆ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు ఉండాలని రాజమండ్రి రూరల్ కాబోయే ఎమ్మెల్యే మంత్రి వేణుగోపాలకృష్ణ అన్న రూరల్ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడే విధంగా దైవ అనుగ్రహం ఉండాలని తిరుమల తిరుపతి కలియుగ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు ఉండాలని అలిపిరి నుంచి మెట్లు మార్గంలో తిరుపతికి మెట్టు మెట్టు కి దీపారాధన చేస్తూ కుటుంబ సభ్యులతో చేస్తున్న పాదయాత్ర ఆ భగవంతుడు దివ్య ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుకుంటూ పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ట్రేడ్ యూనియన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ముద్దాల అను మాట్లాడుతూ 16,17,18 మూడు రోజులు పాటు ఈ పాదయాత్ర తిరుపతిలోనే ఉంటామని స్వామి వారి దివ్య ఆశీస్సులు కోరేందుకు కుటుంబ సభ్యులతో విచ్చేసామని మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కూడా ఎంతో ఉత్తేజంతో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్వామి వారి దివ్య ఆశీస్సులు తోడై 175 కి 175 సీట్లు సాధించే దిశగా ప్రయత్నం చేసే కృషిలో స్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రజల దివ్య ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ పాదయాత్ర ప్రారంభించడం జరిగింది.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నక్కెళ్ళ బాబురావు రాజీనామా

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆ పార్టీ తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు నక్కెళ్ళ బాబురావు ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతో పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి,జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీలో తనను ఇంతకాలం గౌరవంగా చూసుకున్న జిల్లా అధ్యక్షుడు,రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,ఎంపీ మార్గాని భరత్ రామ్ కు బాబురావు ధన్యవాదాలు తెలిపారు. తన రాజీనామా లేఖను జిల్లా పార్టీ అధ్యక్షుడు జక్కంపూడి రాజాకు పంపిస్తున్నట్లు నక్కెళ్ళ బాబురావు తెలిపారు.

# వై.సి.పి. ఎమ్మెల్యే అభ్యర్థి పినిపే విశ్వరూప్‌కి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

అమలాపురం నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ ను ప్రకటించిన నేపథ్యంలో ఆయనని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వైస్ చైర్మన్ నానిరాజు, అమలాపురం పురపాలక సంఘ కోఆప్షన్ సభ్యులు వంకాయల కాశీ, వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి నూలు రమేష్ ,వైసిపి నాయకులు సింగంశెట్టి నగేష్, సింగంశెట్టి కుమార్, నూలు కృష్ణ ,కంచర్ల అయ్యప్ప వంకాయల రాంబాబు. తద్దితరుల

# పీఎంపీలకు, స్త్రీలకు వచ్చే వ్యాధులపై అవగాహన



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

మహిళలకు వచ్చే వ్యాధులపై అవగాహన ఎంతో అవసరం అని ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ మాధురి దేవి సముద్రాల అన్నారు.ఆదివారం కమ్యూనిటీ పారామెడిక్స్ %ఽ%ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు రాజమండ్రి శాఖ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సదస్సులో డాక్టర్ మాధురి'స్ విమెన్స్ క్లినక్ గైనకాలజిస్ట్ డాక్టర్ మాధురి దేవి మాట్లాడుతు స్త్రీలు ఇబ్బంది పడే వ్యాధులను ప్రాధమిక స్థాయిలో గుర్తించి తగు చికిత్స అందించడంతో పాటుగా వ్యాధి గురించి తగు జాగ్రత్తలు తెలిపాలని అన్నారు,ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో మహిళలు పడే ఇబ్బందులు గురించి, చేయు అధునాతన చికిత్సల గురించి వివరించారు.వృద్దాప్యంలో స్త్రీలకు వచ్చే వ్యాధుల పట్ల ఒక ఆదరణ తో కూడిన వైద్య సేవలందించాలని సూచించారు.రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీలకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతుందని,వీటి వల్ల మేలైన సేవలందించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం,మండల కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు ప్రసాద్ బాబు,ఏ సురేష్ బాబు,కేవీఎస్ఎన్ రెడ్డి,సుంకర శ్రీనివాస్,ఎమ్ బాపూజీ లతో పాటు సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.అనంతరం డాక్టర్ మాధురి దేవి ని సభ్యులు ఘనంగా సత్కరించారు.

# రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ఎడ్వైజర్‌గా గురుదత్త ప్రసాద్

- అభినందనలు తెల్పిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ ఎడ్వైజర్ గా మేడా గురుదత్త ప్రసాద్ నియమితులయ్యారు.ఈమేరకు ఈనెల 16వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేసారు.స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన,ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత మేడ గురుదత్ ప్రసాద్ జనసేన పార్టీలో రాజానగరం నియోజక వర్గంలో కీలక బాధ్యతలు నిర్వహించి,ఇటీవల ఆ పార్టీతో విభేదించి వైస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గురుదత్త ప్రసాద్ కి రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అభినందనలు తెలిపారు.వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరగానే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించి సముచిత స్థానం కల్పించారని ఆయన పేర్కొంటూ,రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఆయన సేవలను వినియోగించుకుంటామన్నారు.అలాగే పలువురు వైసిపి నాయకులు కూడా గురుదత్త ప్రసాద్ కి అభినందనలు తెలిపారు.

# కోనసీమ జిల్లా ఏసీబీ డిఎస్పిని కలసిన కొత్తలి గౌరినాయుడు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**



బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డివిజన్ రేంజ్ ఏసీబీ డిఎస్పి డి. శ్రీహరి రాజును ఆదివారం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జిల్లా చీఫ్ కొత్తలి గౌరి నాయుడు రాజమండ్రిలో మర్యాద పూర్వకంగా ఆదివారం సాయంత్రం కలసి, తన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరి నాయుడు ఏసీబీ డీఎస్పీ సేవలను కొనియాడారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, పోలీస్ శాఖలో తనదైన శైలిలో విధులు నిర్వహిస్తున్న ఈ తరహా అధికారులు ఆంధ్ర రాష్ట్రంలో గల అన్ని జిల్లాల్లో ఉండాలని గౌరి నాయుడు అభిలాషించారు.

## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

### - మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ సత్తిబాబు దంపతులు, ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**
పరిపాలన అంటే సంక్షేమంతో పాటు అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కూడా ఉండాలని, వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మీ, టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొంగోడు గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ.. వైసీపీ వాళ్లు చేస్తున్న దుష్ప్రచారాలు తిప్పుకొట్టాలని జనసేన టీడీపీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సంక్షేమానికి మేము దూరం కాదని, వైసీపీ కంటే మరింత సంక్షేమం చేస్తాం. అర్హులైన వారందరికీ కచ్చితంగా ప్రతి పథకాన్ని అమలు చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముక్తకంఠంతో చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని బలపరిచి గ్లాసు గుర్తుకు ఓటేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మీ సత్తిబాబు దంపతులు మాట్లాడుతూ వైసీపీని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికలలో టీడీపీ జనసేన శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఓటును పోలింగ్ బూత్ వరకు తీసుకు రావాలసిన బాధ్యత ఉందని అన్నారు. మన బిడ్డల, రాష్ట్ర భవిష్యత్ కోసం బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి కలయిక అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు గౌరవంగా బతకాలంటే చంద్రబాబునాయుడు సీఎం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఓటరు విజ్ఞతతో ఆలోచించి జనసేన అభ్యర్థి పంతం నానాజీని ఆశీర్వదించి గ్లాస్ గుర్తుకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాసరావు టీడీపీ, జనసేన నాయకులు వనుం నారాయణ రావు, కోటగిరి మహేంద్ర బాబు, చంద్రు వెంకన్న రాయ్ చౌదరి, మామిడాల వెంకటేష్, ఆట్ల గోవిందరాజు, పంపన కన్నారావు, రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి, గండి వెంకటేశ్వరరావు, అప్పనపల్లి నారయ్య, చీపురుపల్లి జయేంద్రబాబు, వై సుకుమార్, పులపకూర శుభ మహేష్, మద్దూరి స్వామి, పేపకాయల సత్తిబాబు, ఊబా రాము, దొమ్మేటి వెంకటరమణ, యాసలపు కన్నబాబు, గురి గణేష్ కుమార్, కొమిరిశెట్టి నర్సింగరావు, కొల్లుబోయిన అత్యుత్, పంతం సందీప్, బండారు మురళి, తూము బన్ను, తుమ్మలపల్లి మాచర్రావు, కర్నాసుల పుష్పరాజు, భోగిరెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాపాకను మర్యాదపూర్వకంగా కలిసిన కుడిపూడిలి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్.**



అమలాపురం పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న. రాజోలు శాసనసభ్యులు రాపాక వరప్రసాదరావును మర్యాదకపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు. పార్టీ విజయ అవకాశాలపై కాసేపు రాపాకతో కుడుపూడి చర్చించారు. వైసిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర .. ముంగర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

### రాజవొమ్మంగి సీఐ సన్యాసినాయుడు, ఎస్సై వెంకయ్య

**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**



రాజవొమ్మంగి మండలం పరిధిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాజవొమ్మంగి సర్కిల్, సీఐ సన్యాసినాయుడు, పేర్కొన్నారు. రాజవొమ్మంగి మండలం లో నాలుగు పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షల్లో అక్రమాలు, అవకతవకలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలు గుంపులుగా ఉండకూడదన్నారు. పరీక్ష కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలన్నారు. మాస్ కాపియింగ్ లేదా ఇతర అవకతవకలకు పాల్పడినా, ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సీఐ సన్యాసినాయుడు, సూచించారు.

## రోడ్డుప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
మోటార్ సైక్లిస్ట్ సెల్ ఫోన్ మాట్లాడుతూ అతివేగంగా ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. ఈ సంఘటన పై పోలీసులు తెలిపిన కథనం మేరకు... కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామానికి చెందిన దామలంక మణికంఠ తన స్నేహితుడు కాతేటి అనిల్ కుమార్తో కల్సి ఆదివారం 8 గంటలకు ఆటోలో కరప వచ్చారు. కరపలో తెలుగు ఉపాధ్యాయుడిని కల్సి సోమవారం జరిగే తెలుగు పేపరు సంబంధించిన ముఖ్యమైన ప్రశ్నలను సేకరించి, తిరిగివెళ్లిపోయేందుకు పాన్ షాపు వద్ద రాత్రి 10 గంటల సమయంలో రోడ్డుపక్కన ఆటోకోసం నిలబడ్డారు. అదేసమయంలో కరపనుంచి పెనుగుదురు వైపు వెళుతున్న మోటార్ సైక్లిస్ట్ సెల్ ఫోన్ మాట్లాడుతూ అతివేగంగా నడుపుతూ అనిల్ ను ఢీకొట్టాడు. ఈప్రమాదంలో అనిల్ కు తలవెనుకభాగంలో, ముఖంపైన, కుడికాలుపై తీవ్రగాయాలయ్యాయి. మోటార్ సైకిల్ నడుపుతున్న మోటార్ సైక్లిస్ట్ కి కూడా గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి క్షతగాత్రులను చికిత్సకోసం 108లో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సోమవారం బాధితులిచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసి, కరప ఎస్ఐ టి.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రైవేటు స్కూల్స్, జూనియర్, డిగ్రీ కళాశాలలో సమస్యలపై పోరాటం తప్పదు

- ట్రేడ్ లైసెన్స్ తొలగించాలని
- అన్ని పార్టీలతో మా సమస్యలపై పోరాటం ఉంటుంది
- రాజమహేంద్రి ప్రైవేటు కాలేజీలు అండ్ స్కూల్స్ అసోసియేషన్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
పేపర్ మిల్ మెయిన్ గేటు ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణ సాయి కళ్యాణ మండపంలో రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షతన రాజమహేంద్రి ప్రైవేటు కాలేజెస్ అండ్ స్కూల్స్ అసోసియేషన్ తరపున ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. రాజమహేంద్రవరం లోని ప్రైవేట్ స్కూల్స్, జూనియర్ కళాశాలల, డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు మరియు ప్రిన్సిపాల్ లు పాల్గొని ప్రైవేటు స్కూల్స్, జూనియర్ కళాశాలలు మరియు డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్టమైన సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలోని ప్రైవేట్ స్కూల్ ల,జూనియర్ కళాశాలల, డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు కలిసికట్టుగా సంఘటితమై ఒక యూనియన్ గా ఏర్పడాలని తీర్మానం చేయడం జరిగింది అని అన్నారు. ఈ సమావేశంలో ప్రైవేట్ స్కూలులు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించిన విషయాలను క్రోడీకరించి వినతి పత్రం గా తయారుచేసి ప్రతి రాజకీయ పార్టీకి, రాజకీయ నాయకుడికి మెమోరండం గా ఇచ్చి వాటిని సాధించేవరకు యూనియన్ పోరాటం సాగిస్తూ ఉండాలని వక్తలు అన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలు నడపాలంటే ఒక ఎడ్యుకేషన్ సొసైటీని రిజిస్టర్ చేసి ఉంటుందని అలా రిజిస్టర్ కాబడిన సొసైటీలో ఉన్న విద్యాసంస్థలకు విద్యుత్ బిల్లును కేటగిరి 2 కమర్షియల్లో కాకుండా కేటగిరి 7లో పెట్టాలని,ఫైర్ మినహాయింపు సర్టిఫికెట్ మన రాష్ట్రంలో జి ప్లస్ 1 బిల్డింగ్ కి ఇస్తున్నారని ఇతర రాష్ట్రాల్లో జి ప్లస్ 2 దాకా ఇస్తున్నారని ఆ విధంగానే మన రాష్ట్రంలో కూడా జి ప్లస్ 2 బిల్డింగ్ కి మినహాయింపు ఇవ్వాలని ట్రేడ్ లైసెన్స్ తొలగించాలని: హాస్పిటల్స్ తరహాలో విద్యాసంస్థలకు కూడా ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని,విద్యా సంస్థల ప్రిన్సిపాల్ సంతకం లేకుండా హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకునే విధానం రద్దు చేయాలని, విద్యాసంస్థల పర్మిషన్ కి గవర్నమెంట్ ఇచ్చే సర్టిఫికెట్స్ ఐదు సంవత్సరాల వ్యాలిడిటీతో ఉండాలని ,స్కూలలకు గతంలో ఎఫిలియేషన్ 10 సంవత్సరాలు దాకా ఇచ్చేవారని అది ఇప్పుడు 3 సంవత్సరాలకి తగ్గించారని తిరిగి మరలా 10 సంవత్సరాలు ఎఫిలియేషన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, కళాశాలలకు ఎఫిలియేషన్ ఐదు సంవత్సరాలు ఇచ్చే విధంగా ఉండాలని,ఎల్కేజీ మరియు యూకేజీ నడుపుకొనుటకు విద్యాసంస్థలకు పర్మిషన్ ఇవ్వాలని,విద్యా రంగానికి సంబంధించి ప్రభుత్వ నిర్ణయ కమిటీలలో ఆయా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం కూడా ప్రతినిధులుగా ఉండేటట్టు చూడాలని, ప్రభుత్వ మీటింగ్ రోజున స్కూల్స్ కు సెలవు ఇవ్వకూడదని,స్కూలు కాలేజీల బస్సుల కోసం యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకురాకూడదని,ప్రభుత్వం ఇచ్చే ఫీజు రీయింబర్స్మెంట్ అమ్మఒడి వంటి వాటిని మేనేజ్మెంట్ ఎకౌంట్లో వేయాలని ,పీజీ చదువుకునే విద్యార్థులకు లోగడ ఫీజు నెంబర్స్ మెంట్ ఇచ్చే వారిని ఆ విధానాన్ని మరలా అమలు చేయాలని, ర్యాలీలకు పిల్లలను పిలవకూడదని: స్కూల్ బస్సులకి ట్రాన్స్పోర్ట్ టాక్స్ భారీగా పెంచారని వాటిని తగ్గించాలని,మార్కుల సిస్టమును తీసివేసి గ్రేడ్ సిస్టంను ప్రవేశపెట్టాలని దీనివలన పిల్లలు మరియు తల్లిదండ్రులు, టీచర్లు ఒత్తిడికి గురికాకుండా ఉంటారని సభ్యులు అన్నారు,రాజమహేంద్రవరం నగరంలోని ప్రతి ఒక్క ప్రైవేటు స్కూలు, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల యాజమాన్యాలు యూనియన్ లో జాయిన్ అయ్యి సభ్యులుగా చేరాలని అన్నారు. ఈ సమావేశంలో అపుస్మ, రుక, స్పర్శ నాయకులు, సభ్యులు అందరూ కలిసి రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధిలో రాజమహేంద్రి అనైడెడ్ కాలేజెస్ అండ్ స్కూల్స్ అసోసియేషన్ గా ఏర్పడిందని అన్నారు. ఈ సమావేశంలో ప్రగతి విద్యాసంస్థల సుంకర మురళి, మెగా విద్యాసంస్థల గంగాధర చౌదరి, తేజస్ పబ్లిక్ స్కూల్ కళ్యాణ్ రెడ్డి, ప్రసాద్ పబ్లిక్ స్కూల్ ప్రసాద్, శోభ స్కూల్ సురేష్, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం గోవిందరాజులు, సత్యనారాయణ రెడ్డి, జాస్తి బుల్లమ్మ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, మాస్టర్ మైండ్స్ జూనియర్ కళాశాల, భారతరత్న ఎస్ఆర్ స్కూల్, నారాయణ జూనియర్ కళాశాల ఏజీఎంలు,ప్రిన్సిపాల్ లు వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీకి ఎన్డీఏ ఏమి న్యాయం చేస్తుంది?

- రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చమని కనీసం టీడీపీ, జనసేన కోరాయా?
- చంద్రబాబు స్వార్థ రాజకీయాలకు ఏపీని తాకట్టు పెడుతున్నారు..
- చిలకలూరిపేట సభలో ప్రధాని మోదీ..ఏపీకి వరాలేమీ ఇవ్వలేదు..
- టీడీపీ, జనసేన అధినేతలపై రాజమండ్రి ఎంపీ భరత్ ఫైర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ మంచి చేస్తానని ఒక్క ముక్క చెప్పలేదని, చంద్రబాబు మాత్రం ఆయనను ఆహా ఓహో అంటూ పల్లకీ మోసేయడాన్ని రాష్ట్ర ప్రజలు ఛీదరించుకుంటున్నారని రాజమండ్రి ఎంపీ, సిటీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ అన్నారు. నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ భరత్ మాట్లాడారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో నిర్వహించిన బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి 'ప్రజాగళం' బహిరంగ సభ పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. ప్రధాని మోదీ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ఎన్నికల సమయంలో తీపి కబురు చెబుతారేమోనని రాష్ట్ర ప్రజలంతా ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తే..అసలు రాష్ట్ర విభజన హామీల సంగతే మాట్లాడకుండా 'దంచుకొట్టుడు' ఉపన్యాసంతో మమ అనిపించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం ప్రధాని మోదీ పట్ల చూపిన అతి వినయం, పొగడ్తలు చూసి జనం నవ్వుకున్నారు అన్నారు. చంద్రబాబు రాజకీయ స్వార్థానికి ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని తాకట్టుపెట్టాలని చూస్తున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ దానిని ప్రతిఘటించడానికి ఏపీ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బీజేపీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఓట్ షేర్ ఒక్క శాతం కూడా లేదన్నారు. అటువంటిది బీజేపీ పొత్తు కోసం టీడీపీ చంద్రబాబు, జనసేన పవన్ అంతలా వెంపర్లాడటానికి కారణమేమిటో ఈ రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల కోడ్ వచ్చాక తొలి సభ, అందులోనూ ప్రధాని మోదీ హాజరైన సభలో మైకులు రెండు మూడు సార్లు మొరాయించాయంటే అశుభ శకునమని అన్నారు. చంద్రబాబు ఐరన్ లెగ్ వల్లే ఇలా జరిగిందని ఎంపీ భరత్ వ్యాఖ్యానించారు. ఈ మిత్రులే గత 2014 ఎన్నికలలో విజయం సాధించారని, కేంద్రంలో ఎన్డీఏ, రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చి..ఏపీకి ఏమి మేలు చేశారని ప్రశ్నించారు. కనీసం ఈ మారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని మోదీ హామీ ఇచ్చారా చంద్రబాబూ అని ఎంపీ ప్రశ్నించారు. రైల్వే జోన్ ఇస్తామన్నారా, పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారా?..మీరు అడిగారా అని ఎంపీ భరత్ సూటిగా ప్రశ్నించారు. ప్రధాని రాష్ట్రానికి పెద్దన్న పాత్ర పోషించాలని, అటువంటిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిర్లక్ష్యంగా చూస్తూ తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో బీజేపీకి నూకల్లేవని, అటువంటిది ఆ పార్టీ ఉనికి కోసం ప్రాధేయపడాల్సింది పోయి టీడీపీ, జనసేన దేహీ అంటూ ఎందుకు వెంపర్లాడుతున్నాయో ఆయా పార్టీల అధినేతలు ఈ రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఎంపీ భరత్ డిమాండ్ చేశారు. చంద్రబాబు ఎంత దుర్మార్గమైన వ్యక్తి అంటే విలువలు, విశ్వసనీయత లేని వ్యక్తని, ఆయనా, ఆయన కుమారుడు లోకేష్ జైలుకు వెళ్ళకుండా తాము చేసిన ఆర్థిక నేరాల నుంచి తప్పించుకునేందుకే ఎన్డీఏతో చంద్రబాబు పొత్తు అన్నారు. ఓటుకు నోటు కేసు, అలాగే వివిధ స్కీమ్ ల పేరుతో చేసిన స్కామ్ ల నుంచి బయట పడటానికి చంద్రబాబు పడే ఆరాటమే పొత్తు వెనుక అసలు కారణమని ఎంపీ భరత్ వివరించారు. 2018లో ఎన్డీఏ నుండి చంద్రబాబు ఎందుకు బయటకు వచ్చారు, వచ్చిన తరువాత 'ధర్మపోరాటం' పేరుతో మోదీని చంద్రబాబు నానా దుర్భాషలాడిన తీరు, అనరాని మాటలు అనడాన్ని ఈ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. అమిత్ షాపై చెప్పులు విసిరేలా ఉసిగొల్పింది ఈ చంద్రబాబే కదా అన్నారు. అవన్నీ చంద్రబాబు మర్చిపోయినట్టు నటిస్తూ చిలకలూరిపేట బహిరంగ సభలో ప్రధాని మోదీపై ప్రశంసల జల్లు కురిపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని, మీ కూటమి వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మేలు జరగకపోగా తీరని నష్టం జరగడం మాత్రం వాస్తవమని ఎంపీ భరత్ అన్నారు.

# ప్రతి దివ్యాంగుడు జగనన్న విజయానికి కృషి చెయ్యాలి

- 2024 జగనన్న వన్స్ మోర్, ఎ.పి లో జగన్ సంక్షేమం మరలా కావాలి కోరుతూ...
- రాష్ట్ర దివ్యాంగుల సెల్ అధ్యక్షుడు బందెల కిరణ్ కుమార్ పిలుపు
- జగనన్న సీఎం, మంత్రి గా చెల్లుబోయిన గెలవాలి
- కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న దివ్యాంగులు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
సోమవారం ఉదయం గౌరీపట్నం మేరీమాత దేవాలం వద్ద తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగుల సెల్ అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ ఆధ్వర్యంలో 2024 జగనన్న వన్స్ మోర్ అనే నినాదంతో 101కొబ్బరికాయ కొట్టి జగనన్న సీఎం కావాలని అలాగే రాజమండ్రి రూరల్ అభ్యర్థి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అఖండ మెజారిటీతో గెలవాలని ఆ మేరీమాత ఆశీస్సులు ఉండాలని వైసిపి శ్రేణులు కార్యకర్తలు కలిసికట్టుగా కృషిచేసి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల సెల్ అధ్యక్షుడు బందెల కిరణ్ రాజ్ పాల్గొని 2024లో కచ్చితంగా జగనన్న గెలుస్తారని అలాగే జగనన్న మరొకసారి ముఖ్యమంత్రి అవుతారని దీనికి ప్రతి దివ్యాంగుడు జగనన్న విజయానికి కృషి చేయాలని అలాగే తూర్పుగోదావరి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు మరియు పార్లమెంట్ అభ్యర్థి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని ఆ మేరీమాతను వేడుకుంటూ కొబ్బరికాయలు కొట్టి కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సెల్ నాయకులు సబెళ్ళ విజయ దుర్గా రెడ్డి, కె.వి.ఆర్ సాగర్, రజిని కుమార్, పుష్కర్ సత్యనారాయణ దివ్యాంగులు పాల్గొన్నారు.

## తొలి రోజు పదో తరగతి పరీక్షలు ప్రశాంతం




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్**
కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, శంఖవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల, అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ మూర్తి దేవస్థానం ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి వార్షిక పరీక్షలు నాలుగు కేంద్రాల్లనూ తొలి రోజు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ నాలుగు కేంద్రాలకూ కలపి మొత్తం 892 మంది విద్యార్థినీ, విద్యార్థులకు గానూ మొత్తంగా 867 మంది హాజరు గాకా మరో 25 మంది పరీక్షార్థులు వివిధ కారణాల వల్ల గైర్హాజరు అయ్యారు. కత్తిపూడి తోపాటు అక్కడక్కడా మరికొన్ని పరీక్షా కేంద్రాలను విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకురాలు నాగమణి పరిశీలించారు. ఏ ఒక్క పరిక్షార్థీ మాస్ కాపీయింగులో పట్టబడలేదు. డీ బార్ కాలేదు.

## బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గా నియమితులైన గండ్రోతు వీరగోవిందరావు

### నియామక పత్రాన్ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే అయ్యోజీవేమా, జిల్లా అధ్యక్షులు దొరబాబు



**కొత్తపేట రావులపాలెం మార్చి 18. విశ్వం వాయిస్ న్యూస్.**
భారతీయ జనతా పార్టీ కొత్తపేట నియోజకవర్గ కో కన్వీనర్ గా నియమితులైన గండ్రోతు.ఎన్నో ఏళ్ళుగా బీజేపీ పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తూ క్రమశిక్షణతో మెలిగే అమలాపురం పార్లమెంట్ పరిధిలోని కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండలంలోని ఈతకోట గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నేత గండ్రోతు వీరగోవిందరావును పార్టీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గా భారతీయ జనతా పార్టీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు యాళ్ల వెంకట రాంమోహన్ రావు(దొరబాబు) నియమించినట్లు వీరగోవిందరావు తెలిపారు ఇటీవలే అమలాపురంలో జరిగిన పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సమక్షంలో పార్టీ పెద్దలు తనకు నియామక పత్రాన్ని అందజేశారని ఆయన పత్రికా ముఖంగా తెలియజేశారు ఈ సందర్భంగా గండ్రోతు మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు పార్టీ సిద్ధాంతాలతో నడుచుకునే నాపై నమ్మకంతో ఈ పదవీ బాధ్యతలను అప్పజెప్పి సహకరించిన జిల్లా అధ్యక్షులు దొరబాబు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యోజీవేమా,జిల్లా ఇంచార్జి అట్లూరి రాంమోహన్ రావు.జిల్లా మాజీ అధ్యక్షులు కర్రి చిట్టిబాబు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడబాల సత్యనారాయణ.పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ. జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు.ఎస్.సి. మోర్చా జిల్లా అధ్యక్షులు పోనుగుపాటి శ్రీనివాస్.కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జి చేకూరి రమేష్ వర్మ.జిల్లా ఉపాధ్యక్షులు బాబీ మాస్టర్.సీనియర్ నాయకులు చీకురిమిల్లి శ్రీనివాస్. సిహెచ్ త్రినాథరావు. గోనెమడతల కనకరాజుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయి నాయకుల సలహాలు సూచనలతో సహాయ సహకారాలతో బీజేపీ శ్రేణులందర్ని కలుపుకుంటూ పార్టీ అభివృద్ధి కొరకు శ్రమిస్తానని వీరగోవిందరావు అన్నారు.

## మహిళ వైద్య చికిత్స కోసం 20 వేల రూ ఆర్థిక సాయం



**కొత్తపేట మార్చి 18. విశ్వం వాయిస్ న్యూస్.**
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం పనసలదొడ్డి గ్రామానికి చెందిన చిట్టూరి సత్యవతి గత కొద్ది రోజులు క్రితం ప్రమాదవశాత్తు జారిపడటం వల్ల ఆమె కాలు విరగడం జరిగింది.ఆమె వైద్య చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకుని ఆమెకు వైద్య చికిత్స కోసం కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సంఘం వారు 20 వేల రూ ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట యువ శెట్టి బలిజ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 'పది' పరీక్షలు ప్రారంభం

**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**
పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. కరప మండలంలో 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. తొలి రోజు తెలుగు పేపర్కు 1023 మందికి గాను 1009 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారులు కె.బుల్లికష్ణవేణి, పి.సత్యనారాయణలు తెలిపారు. కరపలోని ఏ, బి సెంటర్లలో 470 మందికి 463 మంది విద్యార్థులు, పెద్దాపురప్పాడు కేంద్రంలో 140 మందికి 137 మంది, వేములవాడ పరీక్షా కేంద్రంలో 53 మందికి 52 మంది, గొర్రిపూడిలో 201 మందికి 198 మంది, వేళంగి హైస్కూలులో159 మందికి విద్యార్థులందరూ పరీక్షకు హాజరై విద్యార్థులు పరీక్ష రాశారు. మండలంలో ఎటువంటి మాలప్రాక్టీస్ జరగలేదని ఎంఈఓలు కృష్ణవేణి, సత్యనారాయణలు వివరించారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరప ఎస్ఐ టి.రామకృష్ణ సిబ్బందితో పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు తరగతిగదుల్లో బల్లలు, ఫ్యాన్లు, మంచినీటి వసతి కల్పించడం జరిగిందని ఆయా పరీక్షాకేంద్రాల సీఎస్ లు, ఎంవీఎల్ నరసింహారావు, పి.కృష్ణమూర్తి, ఎ.కాశీవిశ్వేశ్వరరావు, ఎండీ తాజుద్దీన్, జి.నాగేశ్వరరావు, సీహెచ్ సత్యనారాయణరావు, డీఓలు తెలిపారు.



# మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**

రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండల కేంద్రం కరప చిరంజీవి కళ్యాణమండపంలో ప్రముఖ వైద్యులు ముమ్మిడి శ్రీరామారావు, నున్న నరసింహారావుల జ్ఞాపకార్థం ప్రవాసాంధ్ర వైద్యనిపుణుల సంఘం, ఎముకల వ్యాధి నిపుణుడు డాక్టర్ బొండా సూర్యారావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులతో కల్సి జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా డాక్టర్ శ్రీరామారావు, డాక్టర్ నరసింహారావుల చిత్రపటాలకు పూలమాలలువేసి వైద్యులు, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, వివిధపార్టీల నాయకులతో కల్సి ఘనంగా నివాళులర్పించారు. కరప, పరిసర గ్రామాలనుంచి 800 మంది శిబిరానికి రాగా 14 మంది వివిధ విభాగాల వైద్యనిపుణులు రక్త పోటు, మధుమేహంతో పాటు రక్తపరీక్షలు, ఈసీజీ, ఎముకల సాంద్రత, శరీర ద్రవ్యరాశి సూచిక, హిమోగ్లోబిన్ వంటి తదితర పరీక్షలు ఉచితంగా చేశారు. అవసరమైనవారికి ఉచితంగా లక్ష రూపాయల ఖరీదు చేసే మందులు పంపిణీచేశారు. వైద్యశిబిరం నిర్వహణకు కళ్యాణ మండపాన్ని ఉచితంగా అందజేసినందుకు సర్పంచ్ ఆశాజ్యోతికి నిర్వాహకులు డాక్టర్ సూర్యారావు, మాజీ సర్పంచ్ తాతీలు కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ బొండా సూర్యారావును వైద్య పరీక్షలు చేయించుకున్న ప్రజలు అభినందించారు.

# ఆనందోత్సాహాలతో శ్రీ వివేకానంద స్కూల్ గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :-**

విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ విద్యార్థులకు సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గ మండల కేంద్రమైన రాయవరంలో శ్రీ వివేకానంద స్కూల్ ఇంగ్లీష్ మీడియం నందు 15వ వార్షికోత్సవ మరియు స్నాతకోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ పాల్గొన్నారు. దీప ప్రజ్వలనంతో కార్యక్రమం ప్రారంభిస్తూ పాఠశాల కరస్పాండెంట్ బి. ఏ.ఎస్ సరోజినీ మాట్లాడుతూ....రామచంద్రపురం బ్రాంచ్ నందు పదవ తరగతి వరకు ప్రభుత్వ అనుమతి వచ్చిందని తెలియజేశారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి. హెచ్. శైలుష,, అకడమిక్ డీన్ సి.హెచ్. వికాశా చైర్మన్ సి. హెచ్. వెంకటేశ్వరరావు తమకు ఉన్న ఐదు శ్రీ వివేకానంద స్కూల్స్ అయిన ఇంద్ర పాలెం కాకినాడ, మధురానగర్ కాకినాడ, సామర్లకోట, రాయవరం, రామచంద్రపురం బ్రాంచ్ లను నూటికి నూరు శాతము చేదోడు వాదోడుగా ఉండి విజయవంతముగా నడుపుటకు సహకరించుచున్నారని వివరించారు. ఈ రాయవరం స్కూల్ నందు తల్లిదండ్రుల ప్రోత్సాహము వెలకట్టలేనిదని, ఇక్కడ ఉన్న విద్యార్థినీ విద్యార్థులు తెలివితేటలు ఎక్కువని, విద్యభ్యసించుటకు కావలసిన అన్ని అదునాతనమైన ఇంటరాక్టివ్ లెర్నింగ్ బోధనా విధానాలతో మారుతున్న ప్రపంచంతో పాటు పోటీపడే దిశగా ప్రతి సంవత్సరం విద్యా విధానంలో తాము అమలుపరిచే పద్దతులను చక్కగా వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎ.న్సీ.ఈ. ఆర్టీ. సిలబస్సుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వంచే ప్రవేశపెట్టిన విద్యా విధానాన్ని అమలుపరుస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులకు తల్లిదండ్రులు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.

- రాయవరం మండల విద్యాశాఖ అధికారి వై. సూర్యనారాయణ మాట్లాడుతూ... విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని పట్టుదలతో చదువుకొని విజయాలు సాధించాలని, ఎవరూ దోచుకోలేని విలువైన సంపద విద్య అని, అటువంటి విద్యని నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణ పూరితమైన విద్య, నడవడికతో జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు. తల్లిదండ్రులను ప్రథమ దైవంగా భావించాలని నిత్యం తల్లిదండ్రులను పూజించాలన్నారు.

**- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు...**

గత సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణులలో ఉత్తీర్ణులయిన విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞాపిక మరియు ప్రశంస పత్రములు, రామానుజం గణిత ప్రతిభ పరీక్షలోను, చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్షలోను మరియు శ్రీ సత్య అకాడమీ వారి చిత్రలేఖనం లో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంస పత్రాలు విశిష్ట అతిధుల అతిధిల చేతుల మీదుగా అందజేశారు.పలువురు వ్యక్తులు పాఠశాల యజమాన్య పనితీరును, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ప్రతిభ పాటవాలను, విద్యార్థుల విజయపరంపరను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా పాఠశాల యాజమాన్యం ఇదేవిధంగా ప్రతిభావంతమైన విద్యార్థినీ విద్యార్థులను సమాజానికి అందిస్తూ విద్యా సేవలో పునరింకతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సి.హెచ్. వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ బి. ఏ.ఎస్ సరోజినీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.హెచ్. శైలుష, అకడమిక్ డీన్ సి.హెచ్. వికాశా, స్కూల్ ప్రిన్సిపల్ అమన్ రషీద్ షేక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల, విద్యార్థిని, విద్యార్థుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అబద్ధాన్ని ఖరీదైన ప్రచారంతో నిజమని నమ్మించే కుట్ర

**- జరగబోయే మోరంపూడి పై ఓవర్ ప్రమాదానికి భాద్యులు ఎవరు..?**
**- మేడా శ్రీనివాస్, విమర్శ, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

అల్లా ఉద్దీన్ అద్భుత దీపం వలే రాజమండ్రి ని కనికట్టు అభివృద్ధిగా చూపించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికోడతారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చిరించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 5 ఏళ్లు గాలికి వదిలేసిన అభివృద్ధి పనులను ఇష్టానుసారం పనులను వేగవంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని , విఠలాచార్య సినిమాలో అట్టపెట్టెలుతో పేకమేడలు కట్టే విధంగా సినిమా సెట్టింగులు చేపట్టే విధంగా రాజమండ్రి అభివృద్ధి పనులు నడుస్తున్నాయని, రాజమండ్రి లో కంబాలచెరువు వద్ద పౌటెన్ నిర్మాణం , డివైడర్ల పైన అంటిస్తున్న చిన్న చిన్న ప్లేట్స్ పనిని గమనిస్తున్న స్థానికులు ఆశ్చర్య పోతున్నారని , నాణ్యత లేని పనులు చేపడుతున్నన్నారని , అలాంటి పనులలో కూడా అవినీతి కమీషన్లు తీసుకుంటు ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని ,వి వి గార్డెన్ రోడ్డులో బారి కాలువ పనుల్లో అక్రమాలతో రాజమండ్రి ని అవినీతి కి కేంద్ర స్థానంగా మార్చేసారని , రాజమండ్రి లో ప్రచారం తప్ప అభివృద్ధి లేదనేది పచ్చి నిజం అని , ప్రజలకు ఏ సౌకర్యాలు లేకపోయినా నగర పాలక సంస్థకు పెద్ద మొత్తంలో ప్రజలు పన్నులు చెల్లెస్తున్నారని , జంపేట, దేవిచౌక్, గోకవరం బస్ స్టాండ్ రోడ్లను మిషన్లతో తొలగించేస్తున్నారని, అదే వరుసను జాగ్రత్తగా తిరిగి అంటించేస్తున్నారని , రాజమండ్రి నగరం పేరుకు మాత్రమే గ్రేటర్ కార్పొరేషన్ గా ప్రకటించారని , ఒక మేజర్ పంచాయితీకి వున్న సౌకర్యాలు కూడా రాజమండ్రి ప్రజలకు లేకపోవటం అత్యంత బాదాకరమని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. మోరంపూడి వద్ద ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్టు ప్రచారం చేసుకుంటున్న పై ఓవర్ నిర్మాణం అంత అత్యంత లోపభూష్టంగా జరిగిందని , కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించ లేదని , చాలా పెద్ద మొత్తం లో అవినీతి అక్రమాలు జరిగాయని,ముందు ముందు మోరంపూడి పై ఓవర్ అక్రమ నిర్మాణ చర్యలు కారణంగా కుప్ప కూలి పోయే ప్రమాదం వుందని,మోరంపూడి ప్రధాన కూడలి వద్ద బారి ప్రమాదం పొంచి వుందని , సాంకేతిక పరంగా చాలా పెద్ద లోపాలు వున్నట్టు నిపుణులు సూచించినా అవినీతి వాటాలకు తలోగ్గిన కొంతమంది అధికారులు పెడ చెవిన పెట్టారని, నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా విస్మరించిన కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేసి అక్రమార్కులకు మేలు చేసారని , నిబంధనల మేరకు నిర్మాణ పనులు జరుగుట లేదని , క్వాలిటి మెటీరిల్ స్థానంలో డూప్లికేట్ బ్రాండ్ మెటీరియల్ ను పై ఓవర్ నిర్మాణంలో వాడారని, ఇప్పటి వరకు విడుదల చేసిన నిధులపై ఉన్నత స్థాయి విచారణ జరిపిస్తే ఎన్నెన్నో అవినీతి నిజాలు భయట పడతాయని , అతిపెద్ద ప్రమాదానికి మోరంపూడి పై ఓవర్ ఎదురు చూస్తుందని , పై ఓవర్ ప్రమాదం సంబవిస్తే అందుకు భాద్యులు పై చట్ట పరమైన చర్యలు చేపట్టాలని , పై ఓవర్ నిర్మాణం లో జరిగిన అనేక అక్రమాలు , అవినీతి చర్యలపై సి బి ఐ తో ధర్యాప్తుకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేసారు. రాజమండ్రి అభివృద్ధి అనే ఒక పెద్ద అబద్దన్ని జగన్, చంద్రబాబు పార్టీల వారు అత్యంత ఖరీదైన ప్రచార మార్గాల ద్వారా నిజం చేయుటకును, ఓటర్ల దృష్టి మళ్ళించి ఎలాగైనా గెలవటానికి కుయుక్తులు పన్నుతున్నారని , అల్లా ఉద్దీన్ అద్భుత దీపం వలే కనికట్టు మంత్రాలు రాజమండ్రి లో చెల్లవని రాజమండ్రి ప్రజలు తగిన గుణపాఠం చెప్పటానికి సిద్ధంగా వున్నారని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ గుర్తు చేసారు.సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డివి రమణమూర్తి , లంక దుర్గా ప్రసాద్, సిమ్మా దుర్గారావు, దూడ్డే సురేష్,వర్ధనపు శరత్ కుమార్, దోషి నిషాంత్ , ఎం డి హుస్సేన్, మేడిచర్ల శ్రీనివాసరావు , వల్లి శ్రీనివాసరావు, గుడ్ల సాయి దుర్గాప్రసాద్, సుంకర వెంకట భాస్కర రంగారావు,వాడపల్లి జ్యోతిష్,జి. లక్ష్మీపతి, చెల్లు చినబాయి,పిల్లా దుర్గా ప్రసాద్ ,కాసా వినయ్, బసా సోనియా, అడపా రాజు ,మాసా అప్పాయమ్మ, మాసా రాజులమ్మ,ఖండవల్లి శ్రీనివాసరావు , మాసా ప్రవీణ్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని యున్నారు.

# ఆదిపర్వం- ఎర్రగుడి ట్రైలర్ లాంచ్

**హైదరాబాద్, విశ్వం సినీ వాయిస్ న్యూస్:**

రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ మరియు ఏఐ ఎంటర్టైన్మెంట్స్ సంస్థల సంయుక్త నిర్మాణంలో రూపుద్దిద్దుకుంటున్న చిత్రం ఆదిపర్వం. మంచులక్ష్మి ప్రధాన పాత్రలో సంజీవ్ మేగోటి ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకున్న ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఎఫ్.డీ.సి చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డిగారు, జడ్చర్ల ఎం ఎల్ ఏ అనిరుద్ జానంపల్లిగారి చేతుల మీదుగా అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ మరియు ఫిలిం ఛాంబర్ సెక్రెటరీ దామోదర్ ప్రసాద్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్, జర్నలిస్ట్ ప్రభు, డైరెక్టర్ నీలకంఠ, జడ్చర్ల ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డి జానంపల్లి, ప్రముఖ రియల్టర్ శిల్పా ప్రతాప్ రెడ్డి , ప్రముఖ నిర్మాత విజయ్ వర్మ, ప్రముఖ నిర్మాత, నటులు, రియల్టర్ రావుల వెంకటేశ్వర్ రావు, బిల్డర్ కైపా ప్రతాప్ రెడ్డితో పాటు ఈ చిత్రంలో నటించిన నటీనటులంతా పాల్గొన్నారు. ఈ చిత్రంలో నటీనటులు మంచులక్ష్మీ, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, శివకంఠంనేని , వెంకట్ కిరణ్, సత్యప్రకాష్, సుహాసిని, హ్యారీజోష్, సమ్మెటగాంధీ, యోగికత్రి, గడ్డం నవీన్, ఢిల్లీ రాజేశ్వరి, జెమినీ సురేష్, బీఎన్ శర్మ, శ్రావణి, అయేషా, రావుల వెంకటేశ్వర్ రావు, సాయి రాకేష్, వనితారెడ్డి, గూడా రామకృష్ణ, రవిరెడ్డి, దేవిశ్రీ ప్రభు, దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి, రాధాకృష్ణ, స్నేహ, లీలావతి, శ్రీరామ్ రమేష్, కైపా ప్రతాప్ రెడ్డి, జ్యోతి, శ్రీరామ్, రాఘవేంద్ర, అమృత్,రాజ్ కుమార్, చిల్లూరి రామకృష్ణ, జోగిపేట ప్రేమ్ కుమార్ (జాతిరత్నాలు), పద్మారావు, సునీల్, మల్లి, నాగరాజు, మృత్యుంజయ శర్మ తదితరులతోపాటు దాదాపు రెండు వందలమందికి పైగా నటీనటులు ఈ చిత్రం ద్వారా వెండితెరకు పరిచయం అవుతున్నారు .

**ఇదో వైవిధ్యమైన కథ :**

ఆదిపర్వం... ఇదో అమ్మవారి కథ, అమ్మవారిని నమ్ముకున్న ఓ భక్తురాలి కథ, ఆ భక్తురాలిని దుష్ట శక్తుల నుండి కాపాడే ఓ క్షేత్రపాలకుడి కథ. ఈ కథ ఎనిమిది వందల యేళ్ల క్రితం ఉత్తరాఖండ్ లోని ఓ అమ్మవారి గుడి చుట్టూ జరిగిన యధార్థ సంఘటనల నుండి వచ్చిన కథ. ప్రతి అరవైయేళ్ల సంవత్సరాల కొకసారి ఆ గుడిలో మారణహోమం జరిగింది. ఆలా మూడు సార్లు జరిగాక నాలగవ సారి మళ్లీ మారణహోమం జరగుతుంటే దాన్ని ఆపిన ఒక జంట కథ. అసలు ఆ అమ్మవారి గుడి చుట్టు ఇలా ఎందుకు జరిగింది. ఇందులో బలి అయ్యిందెవరు ఎందుకయ్యారు, ఎవరెందుకు ఇలా చేసారు. అసలు దైవ శక్తిని దుష్ట శక్తులని ఎలా ఎదుర్కున్నారు, ఘోర ప్రమాదాలని ఎలా ఆపారు. ఇలా ప్రేమా, ద్వేషం భయం, భక్తి నవరసాలు ఉన్న కథ ని ప్రేక్షకులకి అందించాలని ఆదిపర్వం ఎర్రగుడి గా మీ ముందుకు వస్తుంది. ఈ సినిమాకి కథ ప్రాణం అయితే విజువల్ ఎఫెక్ట్స్ ఊపిరి. ఆడియెన్స్ కి విజువల్ ఫీస్ట్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, కథ డిమాండ్ చేసిన ప్రతి చోట స్పెషల్ ఎఫెక్ట్స్ ని వాడారు. అందుకు సారధి




స్టూడియోని ఎంచుకున్నారు. దీనికోసం తొమ్మిది నెలల పాటు శ్రమించారు.ఈ చిత్రానికి సమర్పణ: రావుల వెంకటేశ్వరరావు సినిమాటోగ్రఫీ: ఎస్ ఎన్ హరీష్ ఆర్ట్ : కేవీ రమణ ,మ్యూజిక్ :మాధవ్ సైబా, సంజీవ్ మేగోటి, బి. సుల్తాన్ వలి, ఓపెన్ బనానా, లుబెక్ లీ మార్విన్,సాహిత్యం : సాగర్ నారాయణ్, రాజాపురం శ్రీనాథ్, వూటుకూరి రంగారావు, మనేకుర్తి మల్లికార్జున,రాజ్ కుమార్ సిరా ఎడిటర్ : పవన్ శేఖర్ పసుపులేటి , ఫైట్స్ : నటరాజ్,కొరియోగ్రఫీ : సన్ రేస్ మాస్టర్ ,పబ్లిసిటీ డిజైనర్ : రమణ బ్రష్,పి.ఆర్. ఓ : ధీరజ్ అప్పాజీ,కో డైరెక్టర్ : సిరిమల్ల అక్షయ్ కుమార్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఘంటా శ్రీనివాసరావు,సహనిర్మాతలు: గోరెంట శ్రావణి- ప్రదీప్ కాటుకూటి- రవిదశిక- రవి మొదలవలస- శ్రీరామ్ వేగరాజు,కాస్ట్యూమ్స్ : నల్లాపు సతీష్ , మేకప్ : పోనాల వెంకట్ రెడ్డి, ప్రొడక్షన్ : అప్పారావు,నిర్మాత : ఎమ్. ఎస్ కె. రచన, దర్శకత్వం: సంజీవ్ మేగోటి తదితరులు ఉన్నారు.

# రాజమండ్రి జిమాల్‌లో అమెరికన్ బ్రాండెడ్ కంపెనీలుకు చెందిన ఉత్పత్తులు లభ్యం

**- జిమాల్ ప్రారంభోత్సవంలో ప్రముఖ సినీ నటుడు సాయికుమార్, యువ హీరో ఆది వెల్లడి**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

ప్రముఖ అమెరికన్ కంపెనీలకు చెందిన గార్మెంట్స్ షుస్ నాణ్యమైన ఉత్పత్తులు అన్ని రాజమహేంద్రవరం జి మాల్ లో లభిస్తున్నాయని ప్రముఖ సినీ హీరో సాయికుమార్, ఆయన కుమారుడు సినిమా హీరో ఆది పేర్కొన్నారు. ఆదివారం ఒక వివాహ కార్యక్రమానికి రాజమహేంద్రవరం విచ్చేసిన సినీ హీరో సాయికుమార్ ఆయన కుమారుడు హీరో ఆది ప్రకాష్ నగర్ లోని జి మాల్ మేనేజింగ్ పార్ట్నర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిమాల్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు సాయికుమార్, ఆది మాట్లాడుతూ తాను అమెరికాలో తానా సభలకు వెళ్ళినప్పుడు మనవాళ్లంతా షాపింగ్ మాల్స్ కు వెళ్లి షాపింగ్ చేశారని, షాపింగ్ మాల్ కల్చర్ ఒక అమెరికాలోనే ఉండేదని అది భారతదేశంలోకి ఎప్పుడు వస్తుందా ? అని ఎదురు చూశానని తెలిపారు. మొట్టమొదట మెట్రో సిటీస్ ఢిల్లీ ముంబై తదితర పట్టణాల తో పాటు రాజమహేంద్రవరానికి కూడా షాపింగ్ మాల్ కల్చర్ ను రామచంద్రారెడ్డి తీసుకువచ్చారని అన్నారు. ప్రఖ్యాత అమెరికన్ కంపెనీలకు చెందిన ఫోమ, రేర్ రాబిట్, యూ.ఎస్.ఏ పోలో , ఇండియన్ టెర్రస్, కాంపోస్, స్పైపర్, యారో, యూ సి బి, లిలైజ్, గేస్, ఫిలిప్పీన్ తదితర అమెరికన్ కంపెనీల బ్రాండ్లకు చెందిన మెన్ అండ్ ఉమెన్, చిల్డ్రన్స్ టీ షర్ట్ లు, షర్టు , షుస్ అన్ని రకాలు వస్తువులు ఒకే చోట లభించే విధంగా జి షాపింగ్ మాల్ ఏర్పాటు చేశారని తెలిపారు. రామచంద్రారెడ్డి అభిరుచి మేరకు క్వాలిటీ తో కలిగిన షుస్ టీషర్ట్స్ ఉమెన్ గార్మెంట్స్ చిల్డ్రన్ గార్మెంట్స్ తదితర వస్తువులు ఒకే కాంప్లెక్స్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తనకు చిన్నప్పటి నుంచి రాజమండ్రి తో అనుబంధం ఉందని తెలిపారు. చిన్నతనంలో గోదారి బ్రిడ్జి దాటే ముందు గోదావరిలో కాయిన్స్ ( చిల్లర



నాణేలు )వేసే వాళ్ళమని గుర్తు చేసుకున్నారు. అందరికీ అందుబాటు ధరలలో నాణ్యమైన వస్తువులు లభించే జి షాపింగ్ మాల్ ను ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ హీరో ఆది మాట్లాడుతూ సామాన్యులకు సైతం అందుబాటు రేట్లలో జి మాల్ ఏర్పాటు చేసిన రామచంద్రారెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన బ్రాండ్లు ఒకే చోట లభించడం గొప్ప విషయం అని అన్నారు ప్రజలు దీనిని వినియోగించుకొని షో రూమ్ విజయపథంలో నడిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాపు మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్ర రెడ్డి, సోమనాథ శాస్త్రి, కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడపాటి నాగేంద్ర రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాడి సత్యనారాయణ రెడ్డి, రెడ్డి కల్చరల్ అసోసియేషన్ నాయకులు పి. సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నందిగం సురేష్‌ని సత్కరించిన ఎమ్మెల్సీ ఇజ్రాయెల్



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ సతీసమేతంగా మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు సమక్షంలో రెండోసారి ఎంపీ టికెట్ సాధించిన నందిగం సురేష్ ని, సతీమణి బేబమ్మ ని గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ ఈసారి కూడా బాపట్ల ఎంపీగా రెండవసారి అఖండ మెజారిటీతో గెలుపొంది జగన్ కి బాపట్ల ఎంపీ సీటు గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు.జగన్ కి నందిగ%శీ% సురేష్ గారంటే చాలా అభిమానం అని అందుకే రాష్ట్రంలో ఎంపీ సీట్లు సెంటిమెంట్ గా సురేష్ చే ప్రకటన చేయించారని, అదే సెంటిమెంట్ రిపీట్ అవుతూ రాష్ట్రంలో 175 కు 175 అసెంబ్లీ స్థానాలు,పార్లమెంట్ 25 కు 25 సాధించి మరల వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి రావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీను, చేట్ల సత్యనారాయణ, లంక ఏడుకొండలు, పెట్ల సూర్యనారాయణ రాజు, నవుంద్రు రమేష్, జొన్నాడ అజయ్, పెదపూడి మణికంఠ, ఉందుర్తి ప్రసాద్, సవరపు కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు మీడియా పై వివక్షత ఏలా..

**- పార్టీ అధిష్టానం పంపించిన బహుమతుల పంపిణీలో మంత్రి తనయుడు సొంత పెత్తనం**
**- గిఫ్టులు, పార్టీలు, నగదు నజరాణాలు కొందరికేనా ..?**
**- ఉచిత వార్తల కవరేజ్ మాత్రం అందరికీ**
**- మీడియాను విభజించి పాలిస్తున్న మాజీ మంత్రి వేణు శైలిపై విమర్శలు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ ప్రత్యేక కథనం:**

ఎన్నికల కోడ్ కూయాక ముందు వరకు గత నాలుగున్నర ఏళ్లుగా ముఖ్యమంత్రి జగన్ దేవుడని, భూమిపై అవతరించిన భగవంతుని స్వరూపమని భజన చేయడమే మీడియాకు మంచిదని సెలవిచ్చిన మాజీ రాష్ట్ర సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మీడియాను విభజించి పాలించే వ్యవహార శైలి పైన, వివక్షత పై రాజమహేంద్రవరం నగర మీడియాలో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రామచంద్రపురం నియోజవర్గం నుండి వలస రాజమహేంద్రవరం రూరల్ కు వచ్చినప్పటి నుండి విభజించి పాలించే వ్యవహార శైలి పైన అసహనంగా వ్యక్తం అవుతుంది. రూరల్ కోఆర్డినేటర్ గా నియమితులైన నాటి నుంచి క్యాంప్ ఆఫీస్ ప్రారంభ సమయంలో నగరంలోని కొంతమంది ఎంపిక చేసిన మీడియాకు నగదు నజరాణాలు నమర్పించుకున్నారు.



రెండు రోజుల క్రితం బొమ్మూరు రూరల్ నియోజకవర్గ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినప్పుడు కూడా కొంతమందికి పదివేల రూపాయలు రహస్యంగా నజరానా ఇచ్చినట్లు తెలుస్తుంది. నియోజక వర్గంలో కడియం ,రాజమండ్రి రూరల్ మండలాలు ఉన్నాయి.ఆయనకు ప్రచారం కావాలనుకుంటే ఆ మండలాల పరిమితం కావాలి.కానీ రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా ఆయన నగరంలోని మొత్తం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాను ఉచిత ప్రచారానికి వాడుకుంటుండగా. గిఫ్టులు, నగదు, నజరాణాలు పంపిణీలో మాత్రం ఎంపిక చేయబడిన జాబితా ప్రకారం మీడియాను విభజించి అవమానిస్తున్నారనే ఆవేదన వ్యక్తం అవుతుంది. రాగద్వేషాలు, వివక్షతకు అతీతంగా ఉండాల్సినటువంటి సమాచార మంత్రికి మీడియా పట్ల ఆగౌరవ పర్చే విధంగా వ్యవరిస్తున్న తీరుపై మీడియా పడుతోంది. ఐ ప్యాక్ ఆధ్వర్యంలో అధిష్టానం పంపించిన నాణ్యత గల జతబట్టలు ,పట్టుచీర విలేకరులకు, ఎలక్ట్రానిక్ మీడియాకు పంపిణీ చేశారు.ఈ పంపిణీ తెలుసుకున్న విలేకరులు కొందరూ మంత్రి కార్యాలయానికి వెళ్లగా ఎంపిక చేసిన జాబితాలో మీ పేరు లేదని మంత్రి బృందం వాదానికి దిగారు. గత్యంతరం లేక స్థానికంగా అత్యంత తక్కువ ధర విలువ చేసే బట్టలు, చీరలు మీడియాకు అందించారు. అయితే ముందు వర్గానికి ఇచ్చిన వస్తువుల నాణ్యతకు, రెండో వర్గానికి ఇచ్చిన వస్తువుల నాణ్యతకు తేడా ఉండడంతో అక్కడ ఉన్న మంత్రి కుమారుడు నరేన్ దృష్టికి సాక్షాలతో సహా తీసుకెళ్లగా తమకు ఏమి సంబంధం లేదని, అంతా అదిస్థానం నుంచి వచ్చిన మీడియా జాబితా ప్రకారం ఇస్తున్నామని తీసుకుంటే తీసుకోండి,లేదంటే మానేయండి మీ వార్తలు మాకు అక్కర్లేదని చెప్పడం మీడియా పట్ల సమాచార మంత్రి కున్న గౌరవం అర్థమవుతుందని తెలుస్తోంది. వారికి నచ్చిన మీడియా భజన బృందానికి మందు పార్టీలు ,నగదు నజరానాలు సమర్పించుకుంటూ మీడియాను అవమాన పరుస్తున్న తీరుపై నగర మీడియాలో ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

# చంద్రబాబుకు ఎన్నికల కమిషన్ నోటీస్..



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**

టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. సీఎం వైఎస్ జగన్ పై టీడీపీ సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులు పోస్ట్ పెట్టిందని.. దీంతో టీడీపీ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తోందని వైఎస్సార్‌సీపీకి చెందిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈసీకీ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రాష్ట్ర సీఈవో ముఖేష్ కుమార్ మీనా.. చంద్రబాబుకు నోటీసులు జారీ చేశారు. 24 గంటల్లోగా సీఎం వైఎస్ జగన్‌పై అసభ్య పోస్టులు తొలగించాలని సీఈవో ఆదేశించారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఉందని సీఈవో ముఖేష్ కుమార్‌మీనా స్పష్టం చేశారు.

సినీ వాయిస్ CINEMA

# బ్లాక్‌లో దిశ సునామీ..

పటానీ తన అభిమానులను ఎప్పుడూ తనదైన ఫ్యాషన్ సెన్స్ తో ఆశ్చర్యపరుస్తుంది. కెల్విన్ క్లెయిన్ ప్రకటనలలో బోల్డ్ లుక్ లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్లలో స్టన్నర్ గా నిలుస్తుంది. పోటీలో ఎదురే లేని స్టన్నింగ్ డ్రెస్సింగ్ స్టైల్‌తో పదికి పది స్కోర్ చేయడం తనకే చెల్లింది. ఇప్పుడు మరోసారి దిశా పటానీ తన కొత్త ఫోటోషూట్ ని షేర్ చేయగా ఇది క్షణాల్లో అంతర్జాలంలోకి దూసుకెళ్లింది. ఈసారి బ్లాక్ డ్రెస్ లో దిశా ఎంతో హాట్ గా కనిపించింది. బ్లాక్ టూ పీస్ లో కనిపించిన దిశా సొగసైన శరీరం, భంగిమ ఎక్స్ ప్రెషన్స్ పరంగా అద్భుతంగా కనిపించింది. దిశా అందమైన రూపాన్ని చూసి అభిమానులు మంత్ర ముగ్ధులయ్యారు.





# స్విమ్ షూట్‌లో హంస అందాల జాతర!

హంసానందిని నాలుగేళ్లగా అవకాశాల కోసం ఎంత సీరియస్ ప్రయత్నాల్లో ఉందో తెలిసిందే. మునుపటి అందాన్ని సొంతం చేసుకుని హంసలో అందం ఏమాత్రం తరిగిపోలేదనడానికి ఎన్నో షుటో షుట్లతో ప్రూవ్ చేసింది. మునుపటి కంటే రెట్టించిన ఉత్సాహంతో ఇన్ స్టాలో యాక్టివ్ గా కొనసాగుతుంది. తన లో హాట్ అప్పిరియన్స్ ని ఎప్పటికప్పుడు హైలైట్ చేస్తూనే ఉంది. కానీ అమ్మడికి మాత్రం అవకాశాలు రానట్లే కనిపిస్తుంది.కనుచూప మేర ఎక్కడా ఫలానా ప్రాజెక్ట్ కోసం పరిశీలనలో ఉన్నట్లు గాసిప్ కూడా తెరపైకి రావడం లేదు. అంటే హంసానందినికి అవకాశాలకి ఎంత దూరంగా ఉందో ఊహించొచ్చు. చివరిగా అమ్మడు %--%పంతం%--% సినిమాలో నటించింది. ఆ తర్వాత వెండి తెరపై మెరిసింది లేదు. అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత ఇన్ స్టాలో యాక్టివ్ అయినా..తెలిసిన దర్శక-నిర్మాతల ద్వారా ప్రయత్నాలు చేసినా ఇంతవరకూ ఒక్క ఛాన్స్ కూడా రాలేదు. వెబ్ సిరీస్ లు..టీవీషోలు లాంటివి ఏవైనా చేస్తుందా? అంటే అక్కడా అవకాశాలు రానట్టే కనిపిస్తుంది. టీవీ షోలకు ఛాన్సెస్ ఉన్నా అమ్మడు నటిగా...ఐటం భామగానే కనిపించాలనే ఆసక్తి తో టీవీ రంగం వైపు ప్రయత్నించి ఉండకపోవచ్చని తెలుస్తుంది. మరి ఈ ఫేజ్ ని దాటి హంస అవకాశాలు అందుకుం టుందా? ఆమె కోసమంటూ ఛాన్సులు ఇవ్వడానికి ఎవరైనా ముందుకొస్తారా? అన్నది చూడాలి. ఇలా ప్రయత్నాలు చేస్తున్నా అవకాశాలు రాకపోయినా ఇన్ స్టాలో మాత్రం నిత్యం వెలుగుతూనే ఉంది. తనదైన హాట్ అప్పిరియన్స్ తో కుర్రాళ్లను అలరిస్తూనే ఉంది.

తాజాగా అమ్మడు స్విమ్మింగ్ పూ లో స్విమ్ షుట్ ఫోటోని షేర్ చేసింది. తడిసిన అందాలతో అమ్మడు కిల్లర్ లుక్ కి ఫిదా చేస్తుంది. హంస అందానికి ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే అన్నిపిస్తుంది. ఈ ఫోటోని ఉద్దేశించి అమ్మడు ఓ కొంటె కామెంట్ కూడా విసరింది. నేను ఇలా ఉన్నాను అంటే నా కళ్లు మీమ్మల్నే వెతుకుతుంటాయి అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అభిమానుల కామెంట్లలోనూ అంతే ఉత్సాహం కనిపిస్తుంది.

క్రీడా వాయిస్

# కేఎల్ రాహుల్ ఐపీఎల్ లో ఆడడంపై క్లారిటీ వచ్చింది!

**ఇంగ్లండ్ తో సిరీస్ సందర్భంగా గాయంతో తప్పుకున్న కేఎల్ రాహుల్**
**తరచుగా గాయాల బారిన పడుతున్న వికెట్ కీపర్ బ్యాట్స్ మన్**
**కేఎల్ రాహుల్ ఫిట్ నెస్ సాధించాడన్న జాతీయ క్రికెట్ అకాడమీ**



గాయం కారణంగా ఇటీవల ఇంగ్లండ్ తో టెస్టు సిరీస్ నుంచి మధ్యలోనే తప్పుకున్న టీమిండియా డాషింగ్ వికెట్ కీపర్ బ్యాట్స్ మన్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ లో ఆడడంపై స్పష్టత వచ్చింది. కేఎల్ రాహుల్ పూర్తి ఫిట్ నెస్ సాధించాడని బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీయే) నిర్ధారించింది. కేఎల్ రాహుల్ ఐపీఎల్ లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. అయితే, ఇటీవల కేఎల్ రాహుల్ తరచుగా గాయాల బారినపడుతున్నాడు. దాంతో అతడు ఐపీఎల్-2024లో ఆడడంపై అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో, కేఎల్ రాహుల్ ఫ్యాన్స్ కు ఎన్సీయే నుంచి శుభవార్త అందింది. అయితే, ఇప్పట్లో కేఎల్ రాహుల్ వికెట్ కీపింగ్ చేయకపోవడమే మంచిదని, కేవలం బ్యాట్స్ మన్ గా కొనసాగాలని ఎన్సీయే సూచించింది. ఐపీఎల్ తాజా సీజన్ మార్చి 22న ప్రారంభం కానుండగా, లక్నో సూపర్ జెయింట్స్ తన తొలి మ్యాచ్ ను మార్చి 24న రాజస్థాన్ రాయల్స్ తో ఆడనుంది.

# నేటి నుంచి ఐపిఎల్ టికెట్ల విక్రయం



చెన్నై : ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) పోటీలు ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి మ్యాచ్ ఎంఎ చిదంబరం స్టేడియంలో రాత్రి 7:30 గంటలకు చెన్నై సూపర్ కింగ్స్ %--% రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ టిక్కెట్ల విక్రయం సోమవారం ఉదయం 9:30 గంటలకు ఆన్‌లైన్‌లో ప్రారంభం కానుంది. స్టేడియంలోని సి, డి, ఇ లోయర్ టికెట్టు ధర రూ.1,700, ఐ, జె, కె అప్పర్ రూ.4,000, ఐ, జె, కె లోయర్ రూ.4,500, సి, డి, ఇ అప్పర్ రూ.4,000, కెఎంకె టెర్రస్ టికెట్టు ధర రూ.7.500గా నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో ఒకరు రెండు టిక్కెట్లు మాత్రమే కొనుగోలు చేయవచ్చని, పెటిఎం, చెన్నై సూపర్ కింగ్స్ వెబ్‌సైట్ ద్వారా టికెట్లు కొనుగోలు చేయవచ్చని సిఎస్‌కె చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెఎస్ విశ్వనాథన్ తెలిపారు. 22న మ్యాచ్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి.

# డబ్ల్యూపీఎల్ విజేత ఆర్సీబీ...

**పురుషుల టీమ్ కు సాధ్యం కానిది అమ్మాయిలు సాధించారు!**
**డబ్ల్యూపీఎల్ ఫైనల్లో 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ ను ఓడించిన ఆర్సీబీ**
**114 పరుగుల లక్ష్యాన్ని 19.3 ఓవర్లలో ఛేదించిన వైనం**
**రాణించిన టాపార్డర్**
**ప్రైజ్ మనీగా రూ.6 కోట్లు అందుకోనున్న బెంగళూరు టీమ్**




ఐపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కథ వేరే. అన్నీ ఉన్నా అదృష్టం లేక ఇప్పటివరకు ఒక్కసారి కూడా టైటిల్ నెగ్గలేకపోయింది. ఇప్పుడా లోటును అమ్మాయిలు తీర్చారు. ఈ ఏడాది ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టైటిల్ ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అమ్మాయిల జట్టు కైవసం చేసుకుంది.

ఇవాళ జరిగిన డబ్ల్యూపీఎల్ ఫైనల్లో ఆర్సీబీ జట్టు 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై ఘనవిజయం సాధించింది. 114 పరుగుల విజయలక్ష్యాన్ని బెంగళూరు జట్టు 19.3 ఓవర్లలో కేవలం 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆర్సీబీ ఛేజింగ్ లో టాపార్డర్ రాణించింది. ఓపెనర్లు కెప్టెన్ స్మృతి మంధన 31, సోఫీ డివైన్ 32, ఎలిస్ పెర్రీ 35 (నాటౌట్), రిచా ఘోష్ 17 (నాటౌట్) పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో శిఖా పాండే 1, మిను మణి 1 వికెట్ తీశారు.

ఈ విజయంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఆనందోత్సాహాల్లో మునిగి తేలుతోంది. డబ్ల్యూపీఎల్ ట్రోఫీతో పాటు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు అమ్మాయిల జట్టుకు రూ.6 కోట్ల ప్రైజ్ మనీ లభించనుంది. రన్నరప్ గా నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ కు రూ.3 కోట్ల ప్రైజ్ మనీ దక్కనుంది.

## ఐపీఎల్ ఆరంభానికి 3 రోజుల ముందు

# ముంబై ఇండియన్స్‌కు బిగ్ షాక్

**గాయం కారణంగా టోర్నీకి దూరమైన స్టార్ పేసర్ జాసన్ బెహ్రెన్‌డార్ఫ్**
**అతడి స్థానంలో ఇంగ్లండ్ పేసర్ ల్యూక్‌ను జట్టులోకి తీసుకున్న ముంబై ఇండియన్స్**
**అంతర్జాతీయ క్రికెట్‌లో తక్కువ అనుభవమే ఉన్నా.. దేశవాళీ లీగ్‌లలో ఉడ్‌కు చక్కటి రికార్డు**

ఐపీఎల్ 2024 ఎడిషన్ ఆరంభానికి ముందు ముంబై ఇండియన్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. గాయం కారణంగా స్టార్ పేసర్ జాసన్ బెహ్రెన్‌డార్ఫ్ టోర్నీకి దూరమయ్యాడని ఆ జట్టు ప్రకటించింది. అతడి స్థానంలో ఇంగ్లండ్ పేసర్ ల్యూక్ ఉడ్‌ను టీమ్‌లోకి తీసుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ముంబై ఇండియన్స్ సోమవారం కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఉడ్ ఎడమచేతి వాటం పేసర్ అని, ఇంగ్లండ్ తరపున 2 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌లు ఆడాడని, టీ20ల్లో 8 వికెట్లు తీశాడని ముంబై ఇండియన్స్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఉడ్ ను రూ.50 లక్షలకు



కొనుగోలు చేసినట్టు వివరించింది. ల్యూక్ ఉడ్ ఇంగ్లండ్ తరపున 5 టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడినప్పటికీ దేశీవాళీ, టీ20 ఫ్రాంచైజీ క్రికెట్ లీగ్‌లలో అద్భుతమైన గణాంకాలను కలిగివుఉన్నాడు. లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అయిన ఉడ్ ప్రస్తుతం 'పాకిస్థాన్ సూపర్ లీగ్ 2024'లో ఆడుతున్నాడు. బాబర్ ఆజమ్ నేతృత్వంలోని పెషావర్ జల్మీ ఫ్రాంచైజీకి ఆడుతున్నాడు. ఈ ఏడాది 11 మ్యాచ్‌లు ఆడి 12 వికెట్లు పడగొట్టాడు. ఇదిలావుంచితే గతేడాది స్టార్ పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, జోఫ్రా ఆర్చర్ అందుబాటులో లేకపోయినప్పటికీ బెహ్రెన్‌డార్ఫ్ పేస్ బౌలింగ్ దళాన్ని ముందుండి నడిపించాడు. గత ఎడిషన్‌లో అతడు 12 మ్యాచ్‌లు ఆడి 14 వికెట్లు పడగొట్టాడు.

మార్పులు, చేర్పుల తర్వాత ముంబై ఇండియన్స్ జట్టుని పరిశీలిస్తే.. హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), డెవాల్డ్ బ్రెవిస్, టిమ్ డేవిడ్, తిలక్ వర్మ, అర్జున్ టెండూల్కర్, కుమార్ కార్తికేయ, ఆకాశ్ మధ్వల్, నెహాల్ వధేరా, షమ్స్ ములానీ, విష్ణు వినోద్, పీయూష్ చావ్లా, రొమారియో షెపర్డ్, గెరాల్డ్ కోయెట్జీ, దిల్షన్ మదుశంక, శ్రేయాస్ గోపాల్, నువాన్ తుషార, అన్షుల్ కాంబోజ్, నమన్ ధీర్, మొహమ్మద్ నబీ, శివాలిక్ శర్మ, ల్యూక్ ఉడ్ జట్టులో ఉన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com